ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400


# ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.prajaveekshanam.in | సంపుటి:16 | సంచిక :287 | 10 గురువారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

### ఈ20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ప్రకటన..

## కేంద్రానికి మద్దతు...

- ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం లేదన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని అసెంబ్లీలో వెల్లడి
- ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వాదనకు తెలంగాణ మద్దతు



ఇథనాల్ కలిపిన ఈ20 పెట్రోల్ వాడకం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలో తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆయన శాసనసభలో వెల్లడించారు. ఈ20 పెట్రోల్ వల్ల వాహనాలు పాడవుతున్నట్లు వాహన యజమానుల నుంచి గానీ, ఆటోమొబైల్ రంగ నిపుణుల నుంచి గానీ రవాణా శాఖ దృష్టికి ఎటువంటి సమాచారం రాలేదని మంత్రి తెలిపారు.

...మిగతా 2 లో...





## సొంత మహిళా ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ నేతలే తోసేశారు: మంత్రి సీతక్క సంచలన ఆరోపణ

- అసెంబ్లీ ఘటన వివాదంలో కొత్త కోణం
- సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేలను తోసేశారంటూ బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఆరోపణ
- గాయపడిన మహిళా పోలీసులను పరామర్శించిన సీతక్క

సీతక్క విడుదల చేసినవి మార్ఫింగ్ ఫొటోలంటూ బీఆర్ఎస్ ఎదురుదాడి తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల్లో బుధవారం మరో కీలక మలుపు చోటుచేసుకుంది.

...మిగతా 2 లో...

## కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారు: మహేశ్ గౌడ్

- కేసీఆర్‌కు హాని జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకోలేదన్న మహేశ్ గౌడ్
- కేసీఆర్ గతంలో గాయపడినప్పుడు సీఎం రేవంత్ వెంటనే స్పందించారని వెల్లడి
- కేసీఆర్‌కు రాష్ట్రంలో అత్యధిక భద్రత ఉందని వివరణ
- సిరిసిల్లలో సీఎం రేవంత్‌కు పిండ ప్రదానంపై మహేశ్ గౌడ్ ప్రశ్నలు
- హరీశ్‌రావు క్షుద్ర పూజలు చేస్తున్నారని కవిత మాట్లాడిన వీడియోలు ఉన్నాయని వ్యాఖ్య



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు హాని జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కోరుకోలేదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతగా ఆయనకు తగిన గౌరవం ఇస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నేతలే సీఎం రేవంత్ రెడ్డి పట్ల అనుచితంగా ప్రవరిస్తున్నారని మండిపడ్డారు.అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బుధవారం మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కేసీఆర్ గతంలో బాత్‌రూమ్‌లో జారిపడినప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించారని చెప్పారు.

...మిగతా 2 లో...

### తెలంగాణ ఉద్యోగులకు

## శుభవార్త...

### పీఆర్‌సీపై ప్రభుత్వం కీలక అడుగు

- పీఆర్‌సీ ప్రక్రియను వేగవంతం చేసే దిశగా కీలక అడుగు
- నివేదిక త్వరగా ఇవ్వాలని పీఆర్‌సీ చైర్మన్‌కు సీఎస్ లేఖ
- రెండో పీఆర్‌సీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో నిర్ణయం
- బకాయి డీఏల విడుదలపై ఉద్యోగుల నుంచి డిమాండ్లు
- ఫిట్‌మెంట్ ప్రకటించాలని ఉద్యోగ సంఘాల ఒత్తిడి

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక చర్య చేపట్టింది.

...మిగతా 2 లో...

### ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్ర.. కేసీఆర్‌పై అసెంబ్లీలో

## రేవంత్ ఆరోపణలు

"అసెంబ్లీ స్పీకర్‌ను దూషించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, ముంబయి, పుల్వామా దాడులతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాసమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్రకు తెరతీశారని ఆరోపించారు. శాసనసభలో బుధవారం మాట్లాడిన సీఎం.. స్పీకర్ స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనను సభ్యులంతా ముక్తకంఠంతో ఖండించారని తెలిపారు. ఇలాంటి ఘటన తర్వాత కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని ప్రజాస్వామ్యవాదులు భావించారని అన్నారు. కానీ కేసీఆర్ అలా చేయలేదని విమర్శించారు.

...మిగతా 2 లో..."

- ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధమని వెల్లడి
- స్పీకర్‌ను దూషించడంపై రేవంత్ ఆగ్రహం
- బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొలిపారని విమర్శ
- స్పీకర్‌కు కేసీఆర్ క్షమాపణ చెప్పలేదని వ్యాఖ్య





## గవర్నర్‌ను కలిసిన కేటీఆర్..

### కాంగ్రెస్ సర్కార్‌పై ఫిర్యాదుల వెల్లువ

- గవర్నర్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ
- 1000 రోజులు గడిచినా కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదని విమర్శ
- తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులు చేశారని ఫిర్యాదు
- దాడులకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు అందజేత
- రైతు బంధు, నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వ వైఫల్యంపై ఆరోపణ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ ఎమ్మెల్యేల బృందం బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఈ సందర్భంగా వారు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. తమ పార్టీ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, అందుకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు సమర్పించారు.అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనకు నిరసనగా నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీకి వెళ్లిన తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దౌర్జన్యం చేశారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవమానించారని, ఈ దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. దీనికి విరుద్ధంగా తమ పార్టీ నేతలపైనే అక్రమంగా కేసులు బనాయించారని ఆయన మండిపడ్డారు.వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, 1,000 రోజులు గడిచినా 420కి పైగా వాగ్దానాలను గాలికొదిలేసిందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు కింద రూ. 73,000 కోట్లు అందిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. రైతు బీమాను నీరుగార్చి, నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిణామాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు కేటీఆర్ వివరించారు.

## యూపీ ఎన్నికల తర్వాత ఫుల్ ఫోకస్ తెలంగాణపైనే.. బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు: బండి సంజయ్

- రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అన్న బండి సంజయ్
- కేసీఆర్ సర్కార్ మెడలు వంచింది బీజేపీయేనని వ్యాఖ్య
- పోలీసుల కేసులకు భయపడాల్సిన అవసరం లేదన్న సంజయ్



తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయ మని, ఈ విజయాన్ని ఏ శక్తీ ఆపలేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే బీజేపీ అధిష్ఠానం దృష్టి పూర్తిగా తెలంగాణపైనే ఉంటుం దని, రాష్ట్రాన్ని దక్కించుకోవడమే తదుపరి లక్ష్యమని వెల్లడించారు.

...మిగతా 2 లో...

## సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయెన్స్...

### తమిళనాడులో విజయ్ టీవీకే కూటమికి పేరు ఖరారు

తమిళనాడులో విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే కూటమి ప్రభుత్వం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ కూటమికి సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయెన్స్ అనే పేరును ఖరారు



చేశారు. ఈ మేరకు దీనిపై బుధవారం కూటమి నేతలు సంయుక్తంగా ప్రకటన చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయ్ టీవీకే పార్టీ అత్యధిక స్థానాలు సాధించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు తగినంత మద్దతు లేకపోవడంతో కాంగ్రెస్, ఐయూఎంఎల్, వీసీకే, ఎండీఎంకే పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడి విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే, ఇంతవరకు ఈ కూటమికి పేరు లేదు. దీంతో తమ కూటమికి పేరు పెట్టాలని నేతలు నిర్ణయించారు. బుధవారం చెన్నై, పనైయూర్‌లోని టీవీకే కార్యాలయంలో టీవీకేతోపాటు ఇతర కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. కాంగ్రెస్ నుంచి సీనియర్ లీడర్ మాణిక్కం ఠాగూర్, తరగాయ్ క్యాత్బర్ట్, ప్రవీణ్ చక్రవర్తి, వీసీకే నుంచి ఆ పార్టీ అధినేత తిరుమవలవన్, వన్నీ అరసు, రవి కుమార్, సింధనాయ్ సెల్వన్, ఎండీఎంకే లీడర్ వైకో, దురయ్ వైకో, ఐయూఎంఎల్ నుంచి కేఎం కాదర్ మొహిదీన్, షాజహాన్ హాజరయ్యారు. రాబోయే అనేక ఎన్నికల్లో కూడా కూటమిగా వెళ్లాలని ఆయా పార్టీల నేతలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై స్పష్టత రావాల్సి ఉంది.

# తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త.. పీఆర్‌సీపై ప్రభుత్వం కీలక అడుగు

మొదటిపేజీ తరువాయి

2వ వేతన సవరణ కమిషన్ (పీఆర్‌సీ) నివేదికను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోరారు. ఈ మేరకు రెండో పీఆర్సీ ఛైర్మన్ ఎన్. శివశంకర్‌కు లేఖ రాశారు. గతంలో నియమించిన రెండో వేతన సవరణ కమిషన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పీఆర్‌సీ అమలుపై ఉద్యోగ సంఘాల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. బకాయి ఉన్న డీఏలు విడుదల చేయాలని, పీఆర్‌సీ నివేదిక ఆధారంగా ఫిట్‌మెంట్ ప్రకటించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశాలపై ఉద్యోగులు ఆందోళన బాట పట్టడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. పీఆర్‌సీ కమిషన్ వేగంగా నివేదిక సమర్పిస్తే.. దాని ఆధారంగా ఉద్యోగుల వేతన సవరణపై తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. కమిషన్ నివేదిక అందిన తర్వాత ఫిట్‌మెంట్, వేతన సవరణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతో పీఆర్‌సీ ప్రక్రియపై ఉద్యోగుల్లో మరోసారి ఆశలు నెలకొన్నాయి.

# సొంత మహిళా ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ నేతలే తోసేశారు: మంత్రి సీతక్క సంచలన ఆరోపణ

మొదటిపేజీ తరువాయి

ఇందుకు సంబంధించిన వీడియోలను కూడా ఆమె మీడియాకు విడుదల చేశారు. మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మిలను వారి పార్టీకే చెందిన ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సుధీర్ రెడ్డి వెనుక నుంచి నెట్టేశారని సీతక్క ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేలను పక్కకు తోసేసి గంగుల కమలాకర్ ముందుకు వెళ్లడం సిగ్గుచేటని ఆమె వ్యాఖ్యానించారు. సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల పురుష ఎమ్మెల్యేలు ఇలా దురుసుగా ప్రవర్తించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆమె ప్రశ్నించారు.గత సోమవారం నల్ల చొక్కాలు ధరించి నిరసన తెలిపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అసెంబ్లీ గేటు వద్ద అడ్డుకున్న సమయంలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. తమ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు చేయి చేసుకున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తుండగా, తాజాగా మంత్రి సీతక్క చేసిన ఆరోపణల ఈ వివాదాన్ని మరో మలుపు తిప్పాయి.మరోవైపు, విధులకు ఆటంకం కలిగించడం, మహిళా పోలీసుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటి అభియోగాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు ఎమ్మెల్యేలపై పోలీసులు ఇప్పటికే రెండు కేసులు నమోదు చేశారు. కొందరు ఎమ్మెల్యేలు తమ ఎదుట చొక్కాలు విప్పి అర్ధనగ్నంగా నిలబడ్డారని, తమను నెట్టివేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఓ మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే మంత్రి సీతక్క, బీఆర్ఎస్ నేతల దాడిలో గాయపడిన మహిళా పోలీసు సిబ్బందిని పరామర్శించారు. మహిళల గౌరవానికి భంగం కలిగించే చర్యలను తమ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని ఆమె స్పష్టం చేశారు. కాగా, మంత్రి సీతక్క విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినవని, అవి ఏఐ-జనరేటెడ్ అని బీఆర్ఎస్ నేతలు కొట్టిపారేశారు.

# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్ర.. కేసీఆర్‌పై అసెంబ్లీలో రేవంత్ ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమస్యలు చర్చకు వస్తే తమ గుట్టు రట్టవుతుందనే భయంతోనే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కుట్రకు తెరతీశారని ఆరోపించారు. బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొలిపి సభకు పంపించారని మండిపడ్డారు.ఎక్కడైతే ఈ కుట్రకు తెరలేచిందని ఆరోపించారో.. అదే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి డప్పులు వాయించేందుకు ప్రయత్నిస్తే అక్కడ శుద్ధీకరణ చేశారని రేవంత్ అన్నారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే నిరసనలో పాల్గొన్న మైదానాన్ని శ్రీరామసేన శుద్ధీకరణ చేసిందని గుర్తుచేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటన తెలంగాణలోనూ చోటుచేసుకుందని వ్యాఖ్యానించారు.స్పీకర్ స్థానాన్ని అవమానించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని సీఎం పేర్కొన్నారు. సభలో సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజాసమస్యలపై చర్చకు సహకరించాలని కోరారు.

## ఇది బీఆర్ఎస్ సస్పెన్షన్ కాదు.. ప్రజా సమస్యలపై వేసిన సస్పెన్షన్ వేటు: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేసిన వేటు కాదని, తెలంగాణ ప్రజల సమస్యలపై విధించిన సస్పెన్షన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం, మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి ఘటనలపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే కక్షపూరితంగా సస్పెండ్ చేశారని మండిపడ్డారు. "ప్రజలేమో 'మా సమస్యలపై మాట్లాడండి' అని అడుగుతుంటే... రేవంత్ రెడ్డి మాత్రం 'సభ నుంచి బీఆర్ఎస్‌ను బయటకు తోసేయండి' అని మార్షల్స్‌ను ఆదేశిస్తున్నారు" అని హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతున్నామనే భయంతోనే ప్రతిపక్షం గొంతు నొక్కే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. నియంతృత్వం ఎంత పెరిగితే.. ప్రజా తిరుగుబాటు అంత బలపడు తుంది అన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి అని ఆయన హెచ్చరించారు.

## యూపీ ఎన్నికల తర్వాత ఫుల్ ఫోకస్ తెలంగాణపైనే.. బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

భద్రా చలంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తలు, నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఒక కాంగ్రెస్ మంత్రి ఢిల్లీకి అక్రమ మార్గాల్లో మూటలు పంపుతున్నారని, గతంలో కేసీఆర్ పాలనలోనూ అదే మంత్రి బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని బండి సంజయ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఇస్తున్న ఉచిత సన్న బియ్యం, ఇళ్ల పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తమ సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.గతంలో రజాకార్ల పాలనను తలపించిన కేసీఆర్ సర్కార్ మెడలు వంచింది బీజేపీయేనని గుర్తుచేశారు. "నాపై 109 అక్రమ కేసులు నమోదు చేసినా నేనెప్పుడూ వెనకడుగు వేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలి. పోలీసు కేసులకు అస్సలు భయపడాల్సిన అవసరం లేదు" అని భరోసా ఇచ్చారు.దేశాన్ని సుదీర్ఘకాలం ఏలిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కేవలం నాలుగు రాష్ట్రాలకే పరిమితమైందని, తెలంగాణలో కూడా ఆ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

### జు20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ప్రకటన..

# కేంద్రానికి మద్దతు...

మొదటిపేజీ తరువాయి

"ప్రస్తుతం ఈ అంశానికి సంబంధించి మా వద్ద ఎటువంటి ప్రతికూల నివేదికలు లేవు. అందువల్ల, దీనిపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసే లేదా నియంత్రణ చర్యలు చేపట్టే ఆస్కారం లేదు" అని ఆయన వివరించారు.ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వ వైఖరితోనే ఏకీభవించారు. గత జూలైలో కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి సైతం లోక్‌సభలో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 20 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకు పైగా పెట్రోల్ కార్లు ఇథనాల్ కలిపిన ఇంధనంతోనే నడుస్తున్నాయని, ఇంజన్ వైఫల్యాలపై ఎటువంటి నిర్దిష్ట ఫిర్యాదులు రాలేదని ఆయన వెల్లడించారు.గతంలో సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్), ఈ20 ఇంధనంలోని అధిక తేమ, క్లోరైడ్ స్థాయిల వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పెట్రోలియం మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. అయితే, ఈ అంశంపై మరింత ధ్రువీకరణ అవసరమని పేర్కొంటూ తదనంతరం ఆ లేఖను ఉపసంహరించుకుంది. ప్రస్తుతం అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఈ20 ఇంధనం వల్ల వాహనాలకు ఎలాంటి ముప్పు లేదనే అభిప్రాయంతో ఉన్నాయి.

# కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారు: మహేశ్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

అర్ధరాత్రి గ్రీన్ ఛానల్ ద్వారా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారని తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడు సీఎం స్వయంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని చెప్పారు. సీఎం తర్వాత రాష్ట్రంలో అత్యధిక భద్రత పొందుతున్న వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు.సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ నేతలు పిండ ప్రదానం చేయడం ఎంతవరకు సమంజసమని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. స్పీకర్ పదవిపై బీఆర్ఎస్ నేత తాతా మధు చేసిన వ్యాఖ్యలపైనా ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల దిగజారుడు రాజకీయాలను తెలంగాణ సమాజం ఖండిస్తోందన్నారు.కేసీఆర్ ప్రాణాలకు ప్రమాదం ఉందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన సొంత కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు క్షుద్ర పూజలు చేస్తున్నారని కవిత మాట్లాడిన వీడియోలు ఉన్నాయని చెప్పారు.కేసీఆర్‌పై కాంగ్రెస్‌కు గౌరవం ఉందని మహేశ్ గౌడ్ అన్నారు. ఆయన త్వరగా కోలుకుని అసెంబ్లీకి రావాలని కోరుకుంటున్నామని చెప్పారు. దళితులు, బలహీన వర్గాలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకం హామీని నెరవేర్చండి











## -TUWJ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

**ప్రజా వీక్షణం ప్రతినిధి ఆదిలాబాద్ సెప్టెంబర్ 09:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా, ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇచ్చిన ఆరోగ్య పథకం హామీని ఇంతవరకు నెరవేర్చకపోవడం విచారకరమని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని అమలు చేసి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (TUWJ) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ కోరారు.బుధవారం నాడు ఆదిలాబాద్ పట్టణంలోని తరంగిణి ఫంక్షన్ హాలులో జరిగిన, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (TUWJ) ఆదిలాబాద్ జిల్లా మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో ఎనిమిదేళ్లుగా జేహెచ్ఎస్ పథకం అమలుకాకపోవడంతో అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు చికిత్స కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతమని విరాహత్ అలీ ఆందోళన వ్యక్తం చేసారు. కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందే ఆర్థిక స్తోమత లేక, ఇప్పటికే వందల సంఖ్యలో జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన విచారం వ్యక్తం చేసారు. ఈ విషయాన్ని తాము పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, ఎలాంటి ఫలితం మాత్రం లేదన్నారు. ఇప్పటికైనా ఆరోగ్య పథకాన్ని అమలుచేసి జర్నలిస్టుల ప్రాణాలకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల మంజూరీలో కలెక్టర్లు తిరకాసులు పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే అలాంటి వైఖరికి స్వస్తి పలికి కార్డులను మంజూరీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జర్నలిస్టుల పట్ల వ్యవహారిస్తున్న వైఖరిని ఆయన ఖండించారు. జిల్లాలో 15మంది జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా, వారికి మంజూరు అయిన అక్రెడిటేషన్ కార్డులను లాక్కోవడం సహించరానిదన్నారు. వెంటనే అక్రమ కేసులను ఉపసంహారించుకోవాలని, లేనిపక్షంలో పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. అలాగే జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న జర్నలిస్టులపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులతో విచారణ జరిపించడం సహించరానిదని విరాహత్ ఆందోళన వ్యక్తం చేసారు. ఈ ఇద్దరు అధికారుల వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన స్పష్టం చేసారు. జర్నలిజం వృత్తి పట్ల సమాజంలో విశ్వాసం సన్నగిల్లుతున్న నేటి పరిస్థితుల్లో, పవిత్రమైన మీడియా వృత్తికి పూర్వ వైభవం దక్కించేందుకు గాను నైతిక విలువలతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉంటుందని ఆయన సూచించారు. ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా ఆదిలాబాద్ జిల్లాలో తమ సంఘం ఎంతో బలోపేతంగా ఉందని, అయితే సభ్యుల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా జిల్లా నూతన కమిటీ చిత్తశుద్ధితో సేవలందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, ప్రకాష్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం నాయకుడు హన్మంత్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్, కార్యదర్శి దేవేందర్ లతో పాటు జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న దాదాపు 200 మంది జర్నలిస్టులు హాజరయ్యారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# స్టైఫండ్ డబుల్.. ఆయుష్ విద్యార్థులకు సర్కార్ గుడ్‌న్యూస్

### స్టైఫండ్స్ భారీగా పెంచుతూ జీవో జారీ

### సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన స్టూడెంట్స్.

### జీవో కాపి అందజేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**హైదారాబాద్, సెప్టెంబర్ 09( ప్రజా వీక్షణం):**

ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, నేచురోపతి విభాగాల్లోని హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థుల స్టైఫండ్లను భారీగా పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇప్పటివరకు హౌస్ సర్జన్లకు నెలకు రూ.13,754గా ఉన్న స్టైఫండ్‌ను రూ.29,792కు పెంచారు. పీజీ విద్యార్థుల స్టైఫండ్ 34,385 నుంచి 74,482కు పెరిగింది. స్టైఫండ్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయుష్ విద్యార్థులు, డాక్టర్లు బుధవారం మధ్యాహ్నం, సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు పెంచిన స్టైఫండ్‌కు సంబంధించిన జీఓ కాపీని అందజేశారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్కసారి కూడా తమ స్టైఫండ్ పెంచలేదని, దీంతో ఆయుష్ విద్యార్థులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటిది ఇప్పుడు అల్లోపతి మెడికోలతో సమానంగా తమ స్టైఫండ్‌ను పెంచడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తమ సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆయుష్ విద్యార్థులు, డాక్టర్ల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆయుర్వేదం, హోమియోపతి, యునాని విభాగాల్లో 138 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించి, ఆయుష్ వైద్య విద్య, బోధన వ్యవస్థను మరింత బలోపేతం చేశామని పేర్కొన్నారు. సిద్ధిపేట్, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్ జిల్లాల్లో 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రులను ఏర్పాటు చేసి, ఆయుష్ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేశామని తెలిపారు. కరీంనగర్‌లో రూ.15 కోట్ల వ్యయంతో 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టామని మంత్రి తెలిపారు. ఈ హాస్పిటల్ ద్వారా ఆయుష్ వైద్య సేవలను మరింత విస్తరించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ఆయుష్ ఆసుపత్రులు, క్లినిక్‌లను దశలవారీగా అప్‌గ్రేడ్ చేస్తూ, మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఆయుష్ వైద్య విధానాలకు ప్రజల్లో మరింత ఆదరణ పెరిగేలా విద్యార్థులు, యువ వైద్యులు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఆయుష్ వైద్య విధానాలపై శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని, కొత్త చికిత్సా విధానాలు, ఔషధాలపై పరిశోధన చేసి ఆయుష్ వైద్య విధానాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. "మీరు చదువుతో ఆగిపోవద్దు.. పరిశోధన వైపు కూడా అడుగులు వేయాలి.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

10 గురువారం సెప్టెంబర్ 2026



www.prajaveekshanam.in

## సంపాదకీయం

# యుద్ధ విరమణ దిశగా సాగని చర్చలు!!

రష్యా- ఉక్రెయిన్ మధ్య చాలా కాలంగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. యుద్ధ విరమణకు అనేక దఫాలుగా చర్చలు జరిగిన ఎ ఒక్కటీ కొలిక్కిరాలేదు. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గంట పాటు ఫోన్ ద్వారా సంభాషించారు. ఈ సంభాషణలో శాంతి చర్చకర్తలైన స్టీవ్ విట్కాఫ్ మరియు జారెడ్ కుష్నర్ రష్యా మరియు ఉక్రెయిన్‌లో చేసిన సందర్శన ఫలితాలను చర్చించారు. ట్రంప్ పుతిన్‌కు ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధానికి త్వరగా ముగింపు కావాలని కోరారు, ఇది అమెరికా-రష్యా సంబంధాలను పూర్తిగా పునరుద్ధరించడానికి సహాయపడుతుందని క్రెమ్లిన్ తెలిపింది. ఈ సందర్భంగా, పుతిన్ యూరోప్ పట్ల రష్యాకు దురాశలు లేవని ట్రంప్‌కు హామీ ఇచ్చారు. పుతిన్ విదేశీ వ్యవహారాల సలహాదారు యూరీ ఉషాకోవ్, పుతిన్ మరియు ట్రంప్ మధ్య జరిగిన ఈ గంటల సంభాషణ 'సంఘటితమైన మరియు చాలా స్పష్టమైనది' అని పేర్కొన్నారు. విట్కాఫ్ మరియు కుష్నర్ చేసిన సందర్శన ఫలితాలను మాస్కో సానుకూలంగా చూస్తుందని ఆయన చెప్పారు. 'డొనాల్డ్ ట్రంప్ యుద్ధాన్ని త్వరగా ముగించాలనే తలంపును స్పష్టంగా వ్యక్తం చేశాడు, ఇది అమెరికా మరియు రష్యా మధ్య సంబంధాలను పునరుద్ధరించడానికి అద్భుతమైన అవకాశాలను తెరవగలదు' అని ఉషాకోవ్ చెప్పారు. 'ఈ దృష్టిలో, ఇది వాణిజ్య మరియు ఆర్థిక సంబంధాలపై ప్రత్యేక ప్రభావం చూపుతుంది, రెండు దేశాలకు భారీ లాభాలను అందించగలదు. ట్రంప్ తన అధ్యక్షతలో ఒక ప్రగతి సాధించాలని ఆసక్తిగా ఉన్నాడు. ఈ దృష్టిని పుతిన్ మద్దతు ఇచ్చారు'. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం ముగించేందుకు ట్రంప్ మరియు పుతిన్ మధ్య జరిగిన ఈ సంభాషణలో యూరోపియన్ దేశాల పట్ల రష్యా యొక్క దురాశల గురించి చర్చ జరిగింది. 'యూరోప్ పట్ల మాకు ఏ దురాశలు లేవు' అని ఉషాకోవ్ చెప్పారు. ఈ కాల్‌పై వైట్ హౌస్ లేదా అమెరికా అధ్యక్షుడి నుండి వెంటనే స్పందన లేదు. అమెరికా శాంతి చర్చకర్తలు జారెడ్ కుష్నర్ మరియు స్టీవ్ విట్కాఫ్ మాస్కో మరియు కీవ్‌లో పుతిన్ మరియు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీతో వేర్వేరు చర్చలకు వెళ్లారు. ఈ సమావేశాలు యుద్ధాన్ని ముగించేందుకు ప్రధానమైన ప్రగతి సాధించలేకపోయాయి, మరియు రెండు దేశాలు శుక్రవారం జరిగిన శాంతి విరమణ తర్వాత తమ వాయు యుద్ధాన్ని కొనసాగించాయి. మంగళవారం స్థానిక అధికారులు తెలిపిన ప్రకారం, రష్యా కీవ్ నగరాన్ని డ్రోన్లు మరియు మిస్సైల్‌లతో బాంబు విసిరినప్పుడు రెండు వ్యక్తులు మరణించారు. మరోవైపు, ఉక్రెయిన్ దాడిలో క్రిమియాలో రెండు వ్యక్తులు మరణించారు. ఇటీవల నెలలుగా, రష్యా మరియు ఉక్రెయిన్ ఒకదానికొకటి నష్టపరిహారం చెల్లించేందుకు తమ వాయు యుద్ధాన్ని పెంచాయి. ఈ రోజు ముందుగా, రష్యా అధ్యక్షుడి ప్రాతినిధి దిమిత్రి పెస్కోవ్, 'రష్యాకు విజయానికి దగ్గరగా ఉన్నామని' చెప్పారు, 'విజయం చాలా దగ్గరగా ఉంది' అని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు అంతర్జాతీయ రాజకీయాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థ , దౌత్య సంబంధాల నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం కీలక ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య బంధం, అంతర్జాతీయ రవాణా ప్రాజెక్టులతో పాటు ముఖ్యంగా సుదీర్ఘంగా సాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత ముగింపు పలకడమే లక్ష్యంగా ఈ భేటీ సాగనుందని రష్యా అధికారిక కార్యాలయం 'క్రెమ్లిన్' ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పష్టం చేశారు. 11న దిల్లీ వేదికగా భారత్ అధ్యక్షతన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్న విషయం తెలిసిందే. ఆ సమావేశానికి ముందే మోదీ - పుతిన్ ఒకరిని ఒకరు కలవబోతున్నారు. అనంతరం ఇరు దేశాల ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి పెస్కోవ్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. యుద్ధ పరిష్కారం కోసం భారత్ చూపిస్తున్న నిబద్ధతను, చొరవను రష్యా మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని ఆయన వెల్లడించారు. అసలు తాము ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకోలేదని, గతంలో మొదలైన ఈ వివాదానికి శాంతియుతంగా చుక్కాని పెట్టడానికే రష్యా ప్రయత్నిస్తోందని చెప్పారు. రష్యా, ఉక్రెయిన్ , అమెరికా మధ్య మళ్లీ శాంతి చర్చలు ప్రారంభమవుతాయని తాము ఆశిస్తున్నామని, శాంతి పునరుద్ధరణ కోసం భారత్‌తో పాటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు కూడా ఆహ్వానించదగినవేనని కొనియాడారు. శాంతి ప్రక్రియ ముందుకు సాగాలంటే కేవలం తమ వైపు నుంచే కాకుండా ఉక్రెయిన్ నుంచి కూడా అంతే సుముఖత ఉండాలని రష్యా స్పష్టం చేసింది. కొన్ని ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌ను నిరంతరం రెచ్చగొడుతూ శాంతి చర్చలను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్నాయని పెస్కోవ్ సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఆ విదేశీ కుట్రలు ఫలించకుండా తాము అడ్డుకుంటామని, శాంతి మార్గంలోనే పరిష్కారాన్ని అన్వేషిస్తామని పునరుద్ఘాటించారు. ఈ ఇరువురి భేటీలో నైనా రష్యా యుద్ధం ముగింపుకు స్వస్తి పలకాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# తిరుమలదేవిపేట పంచాయతీ పరిధిలో విజయవంతంగా తెలుగుదేశం "ఇంటింటా ప్రచారం"

### నూతన ఉత్సాహంతో ముగిసిన డోర్-టూ-డోర్ కార్యక్రమం...

### సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ

**తిరుమలదేవిపేట సెప్టెంబర్ 09(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా, టి. నర్సాపురం మండలం పరిధిలోని తిరుమలదేవీపేట గ్రామ పంచాయతీలో ప్రజలను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకునేందుకు మరియు ప్రభుత్వ విధానాలను వివరించేందుకు చేపట్టిన "ఇంటింటా ప్రచారం" (డోర్-టూ-డోర్) కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా అత్యంత విజయవంతంగా, నూటికి నూరు శాతం పూర్తయింది.రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ప్రత్యేక చొరవ మరియు దిశా నిర్దేశం మేరకు ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా, పకడ్బందీ ప్రణాళికతో సాగింది. గ్రామంలోని కీలకమైన 68, 70, 71 మరియు 72 బూత్ ల పరిధిలో ఉన్న ప్రతి ఇంటినీ స్వయంగా సందర్శించారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఓపికగా ఆలకించారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కార్యాచరణను, పార్టీ అమలు చేయబోయే సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు.ఈ బృహత్తర కార్యక్రమం ఇంతటి ఘనవిజయం సాధించడం వెనుక గ్రామ కమిటీ సభ్యులు, బూత్ ఇంచార్జ్‌లు మరియు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ ప్రతీ కార్యకర్త యొక్క శ్రమ దాగి ఉంది. అందరూ ఒక కుటుంబంలా ఐకమ్యంగా, సమష్టి కృషితో ముందుకెళ్లడం వల్లే నిర్దేశిత బూత్‌లన్నింటిలోనూ అనుకున్న దానికంటే ముందే వంద శాతం ఇంటింటా ప్రచార లక్ష్యాన్ని దిగ్విజయంగా చేరుకోగలిగామని నిర్వాహకులు తెలిపారు.ఈ



సందర్భంగా తోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఎండనక, వాననక తమతో పాటు కలిసి నడుస్తూ, పార్టీ కోసం అంకితభావంతో అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకుడికి, క్షేత్రస్థాయి కార్యకర్తలకు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తమ ఇంటికి వచ్చిన తెలుగు యువత బృందాన్ని సాదరంగా ఆహ్వానించి, ఆప్యాయంగా పలకరించి, సంపూర్ణ మద్దతును మరియు సహకారాన్ని అందించిన తిరుమలదేవీపేట గ్రామ పంచాయతీ ప్రజలందరికీ ఆయన తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఆశీస్సులతోనే భవిష్యత్తులోనూ ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పెన్షన్ ఇవ్వాలి

### పెన్షన్ దరఖాస్తు గడువు సెప్టెంబర్ నెలాఖరు వరకు పొడిగించాలి : సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్

**కుక్కునూర్:సెప్టెంబర్ 09(ప్రజా వీక్షణం)**

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుక్కునూరులోని సుందరయ్య భవన్ ప్రజాసంఘాల కార్యాలయంలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం షేక్ వలీపాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల మూడు నెలల తర్వాత తొలిసారిగా సామాజిక పెన్షన్లను విడుదల చేయడంతో పేదలకు కొంత ఊరట కలిగింద న్నారు. అయితే దరఖాస్తు ప్రక్రియలో విధించిన కఠిన నిబంధనలు, వివిధ ధృవపత్రాల కారణంగా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా డప్పు కళాకారులు, చర్మకారులకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ సర్టిఫికెట్ తప్పనిసరి చేయడం వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారని, గతంలో మాదిరిగానే సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. సెప్టెంబర్ 7న ప్రారంభమైన పెన్షన్ నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 16తో ముగించడం సరికాదని, వరుస సెలవుల కారణంగా లబ్ధిదారులకు సమయం సరిపోవడం లేదని అన్నారు. ఇంటి



పన్ను రసీదుతో సహా పలు ధృవపత్రాలు అడుగుతుండటంతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా యని తెలిపారు. అందువల్ల నిబంధనలు సరళీకరించి, గడువును సెప్టెంబర్ నెలాఖరు వరకు పొడిగించి అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పెన్షన్ ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పులదాసు రమేష్, పోచవరపు వెంకటేశ్వర్లు, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టెన్షన్ వదిలేయండి.. పెన్షన్ మీ చేతికి వస్తోంది!

### టీ. నర్సాపురంలో నూతన పింఛన్ల పర్వం.. లబ్ధిదారుల కుటుంబలలో వెలుగులులి

**టీ. నర్సాపురం, సెప్టెంబర్ 9:( ప్రజా వీక్షణం)**

"ఇక టెన్షన్ ఎందుకు.. పెన్షన్ ఉండగా!" అంటూ ఈ స్లోగన్ ఇప్పుడు టీ. నర్సాపురంలో హాట్ టాపిక్‌గా మారింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు దూసుకుపోవాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని సచివాలయం-2 కార్యాలయంలో నూతన పింఛన్ల నమోదు ప్రక్రియ జోరుగా సాగుతోంది. క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను పరిశీలించిన కూటమి నాయకులు, అర్హులైన పేదలకు భరోసానిస్తూ స్పష్టమైన హామీలిచ్చారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, డప్పు మరియు చర్మ కళాకారులు, కల్లు గీత కార్మికులు, హెల్త్ పింఛన్లకు అర్హులైన అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 16వ తేదీ వరకే ఆన్‌లైన్ దరఖాస్తులకు అవకాశం ఉంది కాబట్టి అర్హులైన వారు వెంటనే తమ సంబంధిత ధ్రువపత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. "వృద్ధులు, మహిళలు లైన్లలో నిలబడి ఇబ్బంది పడకూడదు!" అంటూ అధికారులకు నాయకులు స్ట్రాంగ్ ఆదేశాలు జారీ చేస్తూ, కేంద్రాల వద్ద వెంటనే టెంట్లు ఏర్పాటు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని, సిబ్బంది అత్యంత ఓపికగా వ్యవహరించి అర్హులకు న్యాయం జరిగేలా ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలని కోరారు. ఈ సువర్ణ అవకాశాన్ని ఏ ఒక్క పేదవాడూ కోల్పోకూడదని, ఈ గుడ్ న్యూస్‌ను వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికగా విపరీతంగా షేర్ చేసి అర్హులైన ప్రతీ ఒక్కరిని అప్రమత్తం చేయాలని సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యే వరకు కూటమి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి గుమ్మల్ల నాగార్జున, జనసేన యూత్ లీడర్ పింగుల మధు, పబ్బు జయరాజు, కృష్ణాపురం, భూక్య హరి, పంచాయతీ కార్యదర్శి కే. ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ దేశవత్ వెంకట్రావు, డిజిటల్ అసిస్టెంట్ భూక్య దివ్య భారతి, మహిళా పోలీస్ వారు తదితరులు పాల్గొన్నారు.



# అంబారుపేట అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరో ముందడుగు

### రూ.36 లక్షలతో విలేజ్ వెల్నెస్ హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన

### గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం)**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో రూ. 36 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న విలేజ్ వెల్నెస్ హెల్త్ సెంటర్ భవనానికి కూటమి నేతలతో కలిసి ఆమె శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులతో పాటు ప్రజారోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంబారుపేటలో నిర్మించనున్న వెల్నెస్ హెల్త్ సెంటర్ ద్వారా గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, వైద్య సదుపాయాల విస్తరణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.నందిగామ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



GENERAL NEWS
10 గురువారం సెప్టెంబర్ 2026
4
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం దినపత్రిక

# కోట్లు ఖర్చు చేస్తున్నామంటూ ప్రచారాలు.. సాలిగూడెంలో మాత్రం కనీస వసతులు కరువవడానికి కారణం ఎవరిది?

### ఇదేనా గిరిజన అభివృద్ధి? సాలిగూడెం గ్రామస్తులు రగిలిపోతుంటే తిరుమలదేవీపేట పంచాయతీ అధికారులు ఏం చేస్తున్నారు ?

**టీ. నర్సాపురం:సెప్టెంబర్ 09**

ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రకటనలు ఇస్తున్నా.. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఏలూరు జిల్లా, టీ.నర్సాపురం మండలం, తిరుమలదేవిపేట పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామం అయినా సాలిగూడెంలో అధికారుల నిర్లక్ష్యం తారాస్థాయికి చేరింది. గత కొన్ని నెలలుగా గ్రామంలో వీధిలైట్లు వెలగకపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.సాలిగూడెం గిరిజన గ్రామంలో సూర్యాస్తమయం అయిందంటే చాలు, ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే గిరిజనులు భయపడుతున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు (వీధిలైట్లు) పనిచేయడం లేదు. బల్బులు కాలిపోయి నెలలు గడుస్తున్నా, వాటిని మార్చాలని పంచాయతీ అధికారులకు చెప్పినా ఎవరికీ పట్టడం లేదు. దీనివల్ల రాత్రి వేళల్లో ప్రధాన వీధులన్నీ పూర్తిగా చీకటిమయంగా మారుతున్నాయి.ఈ గిరిజన గ్రామంలో రాత్రిపూట చీకటి కారణంగా విషసర్పాలు, తేళ్లు సంచరిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చీకటిని ఆసరాగా చేసుకుని దొంగల భయం కూడా పెరిగిపోవడంతో, రాత్రిపూట కంటిమీద కునుకు లేకుండా బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నామని గిరిజనులు వాపోతున్నారు.సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే స్పందించాల్సిన పంచాయతీ అధికారులు మాత్రం మొద్దునిద్ర వీడటం లేదు. వీధిలైట్లు వేయాలని గత కొన్ని నెలల క్రితమే పంచాయతీ సెక్రటరీకి పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయింది. కేవలం హామీలివ్వడమే తప్ప ఆచరణలో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని గిరిజనులు మండిపడు తున్నారు.గిరిజనుల పట్ల అధికా రులు చూపుతున్న ఈ ఉదాసీన వైఖరిపై



సాలిగూడెం గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు, సంబంధిత పంచాయతీ పాలకవర్గం స్పందించి సాలిగూడెం గిరిజన గ్రామంలో వెంటనే వీధిలైట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో గ్రామస్తులందరూ కలిసి పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# సర్ నోటీసుల ధ్రువ పత్రాల సేకరణ..

**దేవరకద్ర, సెప్టెంబర్9 ప్రజా విక్షణం**

తెలంగాణ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా ఉదారము బుధవారం మండల కేంద్రంలోని యుపిఎస్ పాఠశాలలో క్షేత్రస్థాయిలో ఓటర్ల నుంచి వచ్చే ఆధారాలను అధికారులు పరిశీలించి,విచారణ చేపట్టారు.నోటీసు అందుకున్న ఓటర్లు ఆధార్ కార్డ్ కాకుండా 11 రకాల తమ సరైన ఐడెంటిటీ ధ్రువపత్రాలను సమర్పించారు.1987 సంవత్సరానికి ముందు పుటిన వారు ఉంటే ఆధార్ తొ సహా ఒకే ధ్రువ పత్రం సమర్పించవచ్చు 1984 నుండి 2004 మధ్యలో పుట్టిన వారు ఆధార్ కార్డు ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ తో సహా తండ్రి లేదా తల్లి ఆధార్ కార్డు తో సహా బ్యాంక్ అకౌంట్ గాని, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్,పాస్పోర్ట్ తదితర ధృవ పత్రాన్ని సమర్పించవచ్చు. 2004 నుంచి 2026 ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ మరియు తండ్రి ఆధార్ కార్డు తల్లి ఆధార్ కార్డు పాటు తల్లిదండ్రుల బ్యాంక్ అకౌంట్, కులం సర్టిఫికెట్, తదితర 11 రకాల ధ్రువ పత్రాలను సమర్పించాలనిఓటర్లకు అధికారులు సూచించారు.బీఎల్ఓల పరిధిలోని పోలింగ్ స్టేషన్ పరిధిలో నోటీసులు అందుకున్న ఓటర్లు తమతమ చిరునామా వివరాలను అధికారులకు అందించారు.ఓటర్ల నుంచి అవసరమైన వివరాలను అధికారులు సేకరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, బిఎల్ వోలు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్ర అభివృద్ధికి భారీగా నిధులు.. 73 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం..

**దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజా విక్షణం**

దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధి కోసం 73 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిందని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, తెలిపారు. బుధవారము రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే ఒక వినతిపత్రం సమర్పించారు. అందుకు మంత్రి స్పందిస్తూ వెంటనే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే జియంఆర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని రహదారులు, వంతెనల నిర్మాణానికి భారీగా నిధులు. దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, వంతెనల నిర్మాణం కోసం మొత్తం రూ.73 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.నియోజకవర్గ ప్రజల రాకపోకల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ప్రత్యేక చొరవ తీసుకుని ఆయా పనుల అవసరాలను ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించి, నిధులు మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రభుత్వం జారీ చేసిన జీవో కాపీని బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, అందజేశారు. జీవో నం.477, 478 ద్వారా 73 కోట్ల 50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం.పోతులమడుగు--గోపన్నపల్లి మార్గంలో హెలబ్ నిర్మాణానికి రూ.4 కోట్లు. చిన్నవడ్డెమాన్--ఉంద్యాల మార్గంలో హెలబ్ నిర్మాణానికి రూ.3 కోట్లు. పోల్కంపల్లి ఎస్సీ కాలనీ--కప్పేట మార్గంలో హెలబ్ నిర్మాణానికి రూ.3 కోట్ల 60 లక్షలు. ఎన్ హెచ్-44 నుంచి ఇస్రంపల్లి, పెద్ద మునగాల చెడ్ మీదుగా కౌకుంట్ల వరకు రహదారి అభివృద్ధి, హెచ్ ఎల్ బి నిర్మాణానికి రూ.35 కోట్లు కేటాయించారు. డోకూర్--చౌ చౌదర్పల్లి మార్గంలో రెండు బ్రిడ్జిల నిర్మాణానికి రూ.7 కోట్ల 20 లక్షలు. కౌకుంట్ల--రేకులంపల్లి మార్గంలో బ్రిడ్జికి రూ.1 కోటి 80 లక్షలు. ఫరీద్‌పూర్ పీఆర్ రోడ్డు--గోప్యానాయక్



తండా మార్గంలో బ్రిడ్జికి రూ.3 కోట్ల 60 లక్షలు. తిమ్మాపూర్--జనంపేట మార్గంలో బ్రిడ్జికి రూ.2 కోట్ల 70 లక్షలు. దేవరకద్ర--ఆత్మకూర్ పిడబ్ల్యుడి రోడ్డులో కౌకుంట్ల--రాచాల, ఇస్రాంపల్లి వద్ద బ్రిడ్జికి రూ.5 కోట్ల 40 లక్షలు. మదనాపూర్-- ఎన్ హెచ్-44 మార్గంలో పాలెం, దంతనూర్, రామనంతపూర్ మీదుగా బ్రిడ్జి నిర్మాణానికి రూ.7 కోట్ల 20 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి.ఈ నిధులతో నియోజకవర్గంలోని రహదారులు, వంతెనలు, మౌలిక వసతులు మరింత మెరుగుపడనున్నాయని ఎమ్మెల్యే జియంఆర్ పేర్కొన్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల్లో ఈ బ్రిడ్జిల నిర్మాణం పూర్తయితే గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు సీతక్క కి ఎమ్మెల్యే జియంఆర్ ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రూ.73 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, హర్షం వ్యక్తం చేస్తూ, నియోజకవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించిన అధికారులు..

### తెలంగాణ భాష గొప్పతనాన్ని కాపాడుకోవాలి

**దేవరకద్ర, సెప్టెంబర్ 9 ప్రజా విక్షణం**

ఇదే కదా మున్సిపాలి కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ముద్దుబిడ్డ, ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ భాషకు ప్రత్యేకమైన గొప్పతనం, వైవిధ్యం ఉందని, దానిని భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటీ ఖాదర్, రామచంద్రయ్య, నాగేష్, సత్యం నరసింహ, నిషిత, నాగమణి, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఏకలవ్యలో విద్యాబోధనకు ప్రాధాన్యత ఇవ్వాలి

- తరగతి సమయాల్లో ఇతర కార్యక్రమాలు నిర్వహించొద్దు
- ప్రయోగాత్మక విద్యపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలి
- పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ సూచన

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 9(ప్రజా వీక్షణం):**

ఏకలవ్య పాఠశాలలో విద్యాబోధనకు తొలి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు తరగతి సమయాల్లో ఇతర కార్యక్రమాలు నిర్వహించొద్దని ప్రయోగాత్మక విద్యపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచుతూ పరిశుభ్రత ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. టేకులపల్లి మండలంలోని తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యాబోధన విద్యార్థుల హాజరు తరగతుల నిర్వహణ ప్రయోగశాలలు భోజనం పరిశుభ్రత యూనిఫాంలు వెల్నెస్ సెంటర్ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు.తరగతుల గదులను పరిశీలించిన కలెక్టర్ కొన్ని తరగతుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడంపై ఆరా తీశారు. గ్రామసభ విద్యార్థి పార్లమెంట్ స్కాలర్‌షిప్‌కు సంబంధించిన బ్యాంకు ఖాతాల ప్రారంభం వంటి కార్యక్రమాల కోసం విద్యార్థులు తరగతులకు దూరంగా ఉన్నట్లు అధికారులు వివరించారు. ఆర్ట్ అండ్ డ్రాయింగ్ తరగతిని పరిశీలించి బోధిస్తున్న అంశాలను తెలుసుకున్నారు. 8వ తరగతి లైబ్రరీ పీరియడ్‌కు బదులుగా స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తరగతి సమయాన్ని పూర్తిగా విద్యాబోధనకే కేటాయించాలని విద్యార్థులు ఉపాధ్యాయులు ఇతర కార్యక్రమాల్లో నిమగ్నం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. గ్రామసభ విద్యార్థి పార్లమెంట్ బ్యాంకు ఖాతాల ప్రారంభం స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి కార్యక్రమాలను తరగతుల అనంతరం లేదా శనివారాల్లో నిర్వహించాలని ఆదేశించారు. విద్యా క్యాలెండర్ ప్రకారం ప్రతి పీరియడ్‌ను సక్రమంగా నిర్వహించి విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు. భౌతిక శాస్త్ర ప్రయోగశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి ప్రయోగాలపై వారి అవగాహనను తెలుసుకున్నారు. పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకు పరిమితం చేయకుండా ప్రయోగాత్మకంగా నేర్పడం ఎంతో ముఖ్యమని ప్రతి విద్యార్థి ప్రయోగాల్లో స్వయంగా పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ప్రయోగశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం ఆసక్తి పెంపొందించేలా బోధన సాగాలని అన్నారు.కొత్తగా చేరిన కొంతమంది విద్యార్థులకు యూనిఫాంలు ఇంకా అందలేదని ప్రిన్సిపల్ వివరించడంతో అర్హులైన విద్యార్థులందరికీ యూనిఫాంలు త్వరగా అందేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.పరిశుభ్రత లోపాలపై కలెక్టర్ అసంతృప్తి...భోజనశాల వంటగది మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రత లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల భోజనశాల వంటగది మరుగుదొడ్లు పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. వంట సిబ్బందితో మాట్లాడి విద్యార్థులకు అందుతున్న ఆహారం వివరాలను తెలుసుకున్నారు. ప్రధాన వంట మనిషి అనారోగ్యంతో



సెలవులో ఉన్నట్లు తెలియడంతో విద్యార్థులకు భోజనంలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ వంట మనిషిని వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టోర్ రూమ్‌లోని కూరగాయలు రిఫ్రిజిరేటర్‌లోని పాలు పెరుగు నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ ఫుడ్ సేఫ్టీ అధికారుల ద్వారా నాణ్యత పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం మాత్రమే అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని వెల్నెస్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ అక్కడ అందుబాటులో ఉన్న మందులను తనిఖీ చేశారు. మందుల నిల్వ వినియోగానికి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన వైద్య సేవలు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విద్యాబోధన ప్రయోగాత్మక విద్య ఆహారం పరిశుభ్రత ఆరోగ్యం హాజరు తదితర అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు తమ బాధ్యతలను పూర్తి జవాబుదారీ తనంతో నిర్వహిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట తాసిల్దార్ వీరభద్రం, ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాహ సిల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్ల ధర్నా..

**దేవరకద్ర, సెప్టెంబర్, 9 ప్రజా విక్షణం**

ఆశాలకు రూ,18000/- వేల వేతనం ఇవ్వకుంటే రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ కి, రాబోవు ఎన్నికల్లో గుణపాఠం తప్పదని, ఆశ వర్కర్లు హెచ్చరించారు. ఆశా కార్మికులకు కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ఆశా కార్మికులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది . తదుపరి ఎన్నిక ల డిటి ఖాదర్ కు ఒక వినతి వినతి పత్రాన్ని సమర్పించారు. ఆశా వర్కర్స్ కి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ,రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు 18,000 ఫిక్స్ వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ప్రభుత్వ పథకాలన్నీ ఆశలకు వర్తింప చేస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, హామీ ఇచ్చారనీ , వీటన్నిటిని 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, నేటికీ 1000 రోజులు దాటినప్పటికీ అమలు చేయకుండా మొండిగా వ్యవహరిస్తున్నారని ఆశా వర్కర్లు విమర్శించారు, రోజురోజుకు మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, స్కూలు ఫీజులు, కూరగాయల ధరలు, రేషన్ ధరలు, ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రభుత్వ ఇచ్చే 10,000/ రూ ,జీతంతో ఆశా కార్మికులు ఎలా? బతుకుతారని , ఆశా వర్కర్లు ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,గత మూడు సంవత్సరాలుగా అనేక ఆందోళన ,పోరాటాలు, చేస్తున్న ,కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ఆశ వర్కర్లు విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలన, సాగిస్తుందని ,పోలీసు రాజ్యం నడుస్తుందని, ప్రశ్నిస్తే దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపడం, జరుగుతుందని ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రేవంత్ రెడ్డి కూని చేస్తున్నాడని, విమర్శించారు. కార్మిక వర్గానికి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని , ఆశ వర్కర్లు విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆశాలకు, కార్మిక వర్గానికి ,ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ,లేదంటే ఉద్యోగ, కార్మిక ,సమస్యలపై ,పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ,ఆందోళన- పోరాటాలు చేపడుతామని, హెచ్చరించారు. ఏ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# నాన్ టీజింగ్ వర్కర్ సమస్యలు పరిష్కారం చేయాలి ..

దేవరకద్ర,సెప్టెంబర్ 9 ప్రజావిక్షణం

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలం నాన్ టీచింగ్ వర్కర్ సమస్యలు పరిష్కరించాలని సాంబశివుడు బుధవారం ఒక ప్రకటనలో కోరారు . 26,000 ఇవ్వాలని వీక్లీ ఆఫ్ అమలు చేయాలని సియల్ అమలు చేయాలని రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని ఇన్సూరెన్స్ కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ అమలు చేయాలని ఈనెల 11న చలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చెప్పేసి కోరుతూ కేజీబీవీ నాటించి వర్కర్స్ తో పాటు ఎస్ఓ కి మిమల్ని వినడం జరిగింది.



# చెట్ల కొమ్మల తొలగింపునకు ముందస్తు అనుమతి తప్పనిసరి

## విద్యుత్, పర్యావరణ విభాగాల అధికారులతో కమిషనర్ ఏసుబాబు సమీక్ష

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పట్టణంలో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘ ప్రత్యేక శ్రేణి కమిషనర్ ఎం.ఏసుబాబు అధికారులనుఆదేశించారు. పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ మేరకు కమిషనర్ తన ఛాంబర్లో విద్యుత్, పర్యావరణ విభాగాల అధికారులతో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే సమయంలో రోడ్లపై పడే కొమ్మలు, ఆకులు, ఇతర వ్యర్థాలను విద్యుత్ విభాగం సిబ్బంది వెంటనే తొలగించాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలిగేలా రోడ్లపై చెత్తను వదిలివేయకూడదని ఆదేశించారు. పట్టణంలో ఎక్కడైనా చెట్లను తొలగించాల్సి వచ్చినా, పెద్ద కొమ్మలను కత్తిరించాల్సి వచ్చినా ముందుగా పురపాలక సంఘ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చి అనుమతి పొందిన తరువాత మాత్రమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనుమతులు లేకుండా చెట్లను నరికినా, కొమ్మలను తొలగించినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రత విషయంలో ఏ విభాగం నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని కమిషనర్ ఏసుబాబు స్పష్టం చేశారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంల్ సహాయ కమిషనర్ డి.భవానీ బాబు, విద్యుత్ సహాయ ఇంజినీర్, పర్యావరణ విభాగం ఉప కార్యనిర్వహణ ఇంజినీర్, సహాయ ఇంజినీర్, పారిశుద్ధ్య తనిఖీ అధికారులు పాల్గొన్నారు.



# బాపట్ల మండలం మురుకొండపాడులో రైతుల కోసం ఎలక్ట్రిక్ పంప్ హౌస్ ప్రారంభం

బాపట్ల : సెప్టెంబర్ 9 ( ప్రజా వీక్షణం )

వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల మండలం మురుకొండపాడు కుంకలమర్రు రోడ్డులో రైతుల సౌకర్యార్థం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ పంప్ హౌస్ను బుధవారం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ..... రైతుల సాగునీటి అవసరాలను తీర్చేందుకు మరియు వ్యవసాయాన్ని మరింత సులభతరం చేసేందుకు ఈ పంప్ హౌస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, మండల పార్టీ అధ్యక్షుడు చెన్నుపాటి కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరి జాషువా డానియేల్,బెనహర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

## హనుమాన్ చాలీసా పూజలో పాల్గొన్న వడ్డీ రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం)

ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు ఆకాంక్షించారు. పెంటపాడు మండలంలోని వెస్ట్ విప్పర్రు గ్రామానికి చెందిన చిన్నిమిల్లి రాజు స్వగృహంలో నిర్వహించిన ఆంజనేయ స్వామి హనుమాన్ చాలీసా పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి భక్తి, ధైర్యం, సేవాభావానికి ప్రతీక అని, హనుమాన్ చాలీసా పారాయణం మనలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. స్వామివారి కృపతో ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నానని తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భక్తిభావం, ఐక్యత మరింత బలపడుతుందని చెప్పారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులతో కలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీలు ప్రారంభం..

## మండల విద్యాధికారి పి.బలరాం..

దేవరకద్ర, సెప్టెంబర్ 9 ప్రజా విక్షణం

దేవరకద్ర బాలుర ఉన్నత పాఠశాల లో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆటల పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈ క్రీడలలో గెలుపు ఓటమి సహజమని క్రీడ స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలి.గెలుపు, ఓటమినైన క్రీడాస్ఫూర్తి తో తీసుకోవాలని ఓటమి గెలుపుకు తొలి మెట్టు గా భావించాలని మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయని ప్రతి ఒక్కరూ గెలుపు కోసం ప్రయత్నం చేయాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు తెలిపారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులలో (బాలురు, బాలికలు) ఒలింపిక్స్, ఆసియా, కామన్వెల్త్ మరియు ప్రాంతీయ క్రిడలను ప్రోత్సహించడం ఈ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశమని, ఈ పోటీలలో దేవరకద్ర మండలం లోని ప్రభుత్వ,ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలల బాలురు, బాలికలు పాల్గొంటారని ,ఈ పోటీలు రెండు రోజులు పాటు జరుగుతాయని మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కృష్ణ, కోయిల్ సాగర్ ప్రధానోపాధ్యాయులు రమేష్, మండలంలోని అన్ని సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, మండలంలోని అన్ని పాఠశాలల పీడీల, పిఈటి లు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# జయరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన వడ్డీ రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కంకిపాటి జయరాజు ఇటీవల కాలం చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. జయరాజు మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జయరాజు అకాల మరణం ఎంతో బాధాకరమని. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని రఘురాం సూచించారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జయరాజు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్లపై పశువులను వదిలితే కఠిన చర్యలు తీసుకుంటాం

## పశువుల యజమానులపై కేసులు నమోదు చేస్తాం

## మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు హెచ్చరిక

తాడేపల్లిగూడెం ప్రతినిది, సెప్టెంబరు 9 (ప్రజా వీక్షణం)



పట్టణంలోని ప్రధాన రహదారులు, అంత ర్గత వీధుల్లో పశువులను వదిలితేయజ మానులపై కఠిన చర్యలు తీసుకుం టామ ని మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసు బాబు హెచ్చరించారు. రహదారులపై పశువులు సంచరించడం వల్ల ట్రాఫిక్కు అంతరా యం కలగడంతో పాటు ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని తెలిపారు. రహదారులపై పశు వులను వదిలే యజమానులు వెంటనే వాటిని తమ ఇళ్లకు లేదా సురక్షిత ప్రదేశా లకు తరలించాలని సూచించారు. నిబంధ నలు ఉల్లంఘించి రోడ్లపై వదిలిన పశు వులను పట్టుకుని గోసంరక్షణ శాలకు తరలిస్తామని హెచ్చరించారు. పశువుల యజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పశు వుల యజమానులు బాధ్యతగా వ్యవహరిస్తూ పురపాలక సంఘానికి ప్రజలకు సహకరించాలని కమిషనర్ కోరారు.

# బంబారలో రైతు పొలానికి త్రీ--ఫేజ్ కరెంట్...

## సాగుకు విద్యుత్ అండ.. రైతు ముఖంలో చిరునవ్వు.

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 09 (ప్రజావీ క్షణం న్యూస్ )



కొమురం భీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబార గ్రామం లో వ్యవసాయానికి విద్యుత్ సౌకర్యం కల్పించడంలో భాగంగా బంబార గ్రామానికి చెందిన రైతు నాగోసే శంకర్, వ్యవసాయ భూమికి త్రీ--ఫేజ్ విద్యుత్ సరఫరాను ప్రారంభిం చారు. విద్యుత్ సదుపా యం అందు బాటులోకి రావడంతో సాగు పనుల కు ఇబ్బందులు తొలగి, రైతుకు ఎంతో ప్రయోజనం చేకూర నుంది .ఈ సందర్భంగా సర్పంచ్ బెండారే కృష్ణాజీ మాట్లాడుతూ.. రైతుల సాగు అవసరాలను గుర్తించి విద్యుత్ సౌకర్యం కల్పించడం వ్యవసాయా భివృద్ధికి కీలక అడుగని అన్నారు. రైతులకు అవసరమైన మౌలిక వస తులు అందుబాటులోకి తీసుకు రావడంతోనే గ్రామీణ వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.రైతుకు అండగా నిలిచే ప్రతి సౌకర్యం సాగుకు బలాన్నిస్తుం దని, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోయిరే ప్రకాష్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య రక్షణకు టీకాలే శ్రీరామరక్ష...

## ప్రతి చిన్నారికి టీకాలు తప్పనిసరిగా వేయించాలి: సర్పంచ్ వేణుగోపాల్..

సిర్పూర్ కాగజనగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 09 (ప్రజా వీ క్షణం న్యూస్ )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామంలోని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు వ్యాక్సినేషన్ అత్యంత కీలకమని బారెగూడ గ్రామ సర్పంచ్ కోట వేణుగోపాల్ అన్నారు. బారెగూడ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన టీకాల కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు అందిస్తున్న వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది చిన్నారులకు పెంటావ్యాలెంట్, డీపీటీ తదితర టీకాలు అందించారు. టీకాలు చిన్నారులను పలు అంటువ్యాధుల నుంచి రక్షించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సర్పంచ్ తెలిపారు. "టీకాల విషయంలో తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దు. ప్రతి చిన్నారికి వయస్సుకు అనుగుణంగా అన్ని టీకాలు తప్పనిసరిగా వేయించాలి" అని ఆయన సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణతో పాటు వ్యాక్సినేషన్పై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యుడు హరీష్, మాజీ వార్డు సభ్యులు హన్మంతు, గోపాల్, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సర్ కార్యక్రమానికి నాయకులు సహకరించాలి..

దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజావిక్షణం

సర్ కార్యక్రమం కి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పూర్తిగా బి ఎల్వోలకు సహకరించాలని ఎన్నికల డిటి ఖాదర్ కోరారు. బుధవారము తహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు.సర్ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వము నవంబర్ 9 వరకు గడువు పొడిగించిందని ఆయన తెలిపారు. నోటీసులు వచ్చిన వారికి ఈ అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు. నవంబర్ 9న తుది జాబితా వస్తుందని ఆయన చెప్పారు. ఈ సమాజంలో అంజల్ రెడ్డి, అడ్డు, సాంబశివుడు, తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీనగర్ శక్తి ఎంక్లెవ్లో బిల్డింగ్ బాగోతం

## అనుమతులు లేకుండానే నిర్మాణాలు

## అధికారుల కళ్లకు కనిపించవా ..

పటాన్ చేరు : సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం)

బొల్లారం డివిజన్ పరిధిలోని 272 బాలాజీనగర్ మరియు శక్తి ఎంక్లెవ్లో భవన నిర్మాణాలపై స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది. సంబంధిత అనుమతులు లేకుండానే కొన్ని నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బహిరంగంగా నిర్మాణ పనులు జరుగుతున్నా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకపోవడంపై స్థానికులు ప్రశ్నలు సంధిస్తున్నారు.నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా లేక నిబంధనలను పక్కన పెట్టారా అన్నది అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. అనుమతులు లేకుంటే నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ఎవరిది ముందస్తు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాలాజీనగర్లోని నిర్మాణాలపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, అనుమతుల వివరాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.అధికారుల మౌనం వెనుక కారణమేంటి.. నిర్మాణాలకు అనుమతులున్నాయా.. ఉంటే వివరాలు బయటపెట్టాలని స్థానికుల డిమాండ్.



# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న జిట్టా

బాపట్ల : సెప్టెంబర్ 9 ( ప్రజా వీక్షణం )

బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశాల మేరకు బుధవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఆఖరి రోజు సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావు పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంచుతూ,కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావు,అందెల మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నవతరం పార్టీ నాయకులు విజయ బావుట ఎగురవేయాలి

## నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్ కె కరీం

బాపట్ల : సెప్టెంబర్ 9 ( ప్రజా వీక్షణం )

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నవతరం పార్టీకి చెందిన ప్రతి నాయకుడు,కార్యకర్తలు,అభిమానులు అందరూ కూడా సమిష్టిగా కష్టపడి నవతరం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్ కె కరీం కోరారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మునిసిపాలిటీ లలో,ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలలో అభ్యర్థులను పోటీకి దింపుతామని తెలిపారు.నవతరం పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.



# విద్యుత్ భద్రత పాటిస్తేనే ప్రాణాలకు రక్షణ .. నిర్లక్ష్యం చేస్తే జీవితంలో చీకట్టి: పోలవరం సబ్ డివిజినల్ పోలీస్ అధికారి కడలి జయకృష్ణ





## టి. నరసాపురం మండలంలో ఘనంగా విద్యుత్ భద్రత అవగాహన సదస్సు

## ఆయిల్ పామ్ గెలకోత కార్మికులు, రైతులకు కీలక సూచనలు చేసిన పోలీసులు, ఉద్యానవన శాఖ అధికారులు

టి. నరసాపురం, సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం):

“విద్యుత్ భద్రత పాటిస్తే చీకటిని పారదోలి వెలుగులు నింపుతుంది.. అదే నిర్లక్ష్యం వహిస్తే మాత్రం నిండు ప్రాణాలను బలిగొని జీవితంలో ఎప్పటికీ చీకటిని మిగులుస్తుంది” అని పోలవరం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కడలి జయకృష్ణ రైతులకు, గెలకోత కార్మికులకు తీవ్రోద్వేగంతో హితవు పలికారు.

బుధవారం సాయంత్రం ఏలూరు జిల్లా టి. నరసాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఆయిల్ పామ్ తోటల్లో గెలలు కోసే సమయంలో తలెత్తే విద్యుత్ షాక్ ప్రమాదాల నివారణపై ఒక సమగ్ర అవగాహన సదస్సును అత్యంత వైభవంగా నిర్వహించారు. పోలీస్ శాఖ, ఉద్యానవన శాఖ అలాగే గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు స్థానిక ఎస్.హెచ్.ఓ మరియు ఎస్ ఐ ఎం. జయబాబు అధ్యక్షత వహించారు.

### ప్రమాదాల నివారణే ధ్యేయంగా..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలవరం కడలి జయకృష్ణ మాట్లాడుతూ.. మండలంలో విస్తృతంగా సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటల్లో రైతులు, కూలీలు గెలలు కోసే తరుణంలో పైనున్న విద్యుత్ తీగలతో అత్యంత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా కుటుంబాలను రోడ్డున పడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ భద్రతా ప్రమాణాలను తూచా తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు.ఇదే సదస్సులో జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ యాదగిరి మాట్లాడుతూ.. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను కూలంకషంగా వివరించారు. విద్యుత్ అపసవ్య వైరింగ్ వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, విద్యుత్ శాఖల నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.అనంతరం డివిజనల్ పోలీస్ ఆఫీసర్ హోదాలో తొలిసారిగా టి. నరసాపురం మండలానికి విచ్చేసిన కడలి జయకృష్ణ ని ‘మేము సైతం’ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత పదవులు అధిరోహించాలని మనసారా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేసి చర్చించారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు టి. నరసాపురం ఎంపీడీవో వై.వి.ఆర్.వి. ప్రసాద్, జంగారెడ్డిగూడెం ఎలక్ట్రికల్ డీఈ పీర్ అహ్మద్ ఖాన్, ట్రాన్స్ కో ఏఈ శ్రీనివాస్, నవభారత్ సంస్థ ప్రతినిధులు కె. వెంకటేశ్వరరావు, కాకాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని విద్యుత్ భద్రతపై సాంకేతిక సలహాలు అందించారు.అలాగే ఈ సదస్సులో కూటమి నాయకులు జోనుబోయిన సోంబాబు, కిలారు సాంబశివరావు, రాచపల్లి వేములయ్య, పింగుల మధు, కన్నం సర్వేశ్వరరావు; వైసీపీ నాయకులు కటకం మల్లయ్య; ప్రముఖ సామాజిక కార్యకర్తలు యస్.డి. నాసర్ పాషా, కొరివి నాగేశ్వరరావు, నారపాల దుర్గారావు, పొదిల రామారావు, గంటా రాజు, కడిరి శాంతరాజు స్థానిక పోలీస్ సిబ్బంది, వందలాది మంది ఆయిల్ పామ్ రైతులు, గెలకోత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఓటర్ ఫొటో అప్ లోడ్ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

## 6,7,8 ఫారామ్స్ పెండింగ్ లేకుండా బి యల్ ఓ లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి.,ఐ.ఏ.ఎస్.

బాపట్ల: సెప్టెంబర్ 09 ( ప్రజా వీక్షణం )

ఓటర్ ఫొటో అప్ లోడ్ పెండింగ్ లేకుండా బి యల్ ఓ లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి. పేర్కొన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ వి సి హాల్ నుండి సర్,పంచాయతీ,మున్సిపల్ ఎన్నికలు వంటి అంశాలపై ఈ ఆర్ ఓ లు,ఏ ఈ ఆర్ ఓ లు,మున్సిపల్ కమిషనర్లు,ఆర్ డి ఓ లు,తహశీల్దార్,బి యల్ ఓ ల తో వీడియా కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... ఓటర్లు జాబితా ప్రత్యేక సమగ్ర ప్రక్రియ లో భాగంగా ఓటర్ ఫొటో అప్ లోడ్ పెండింగ్ లేకుండా పూర్ట్ చేయాలని బి యల్ ఓ ల ను ఆదేశించారు.సరిగా లేకుంటే ప్రెస్ గా ఉండే ఫొటోలు తెప్పించుకోవాలి లేదా ఫొటోలు తీయించాలని బి యల్ ఓ లను ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు మండల పరిధిలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్న హియరింగ్ కేంద్రాలను పరిశీలించి హియరింగ్ దరఖాస్తులు నిర్ణిత గడువులోగా పెండింగ్ లేకుండా ఏ ఈ ఆర్ ఓ లు మరియు బి యల్ ఓ లుపూర్తి చేయాలని ఆదేశించారు .6,7,8 ఫారాలు పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలన్నారు. పర్చూరు,చీరాల,వేటపాలెం, రేపల్లె మండలాలలో పెండింగ్ ఉండడానికి ఏమి కారణాలను సంబంధిత అధికా రులను అడిగి తెలుసుకున్నారు.6,7,8 ఫారాలు కు సంబంధించి బి యల్ ఓ ల వారిగా సమీక్షించారు.యన్ జి ఎస్ పి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .పంచాయతీ ఎన్నికలుకు సంబంధించి జిల్లాలోని పంచాయతీ వివరాలు, పోలింగ్ కేంద్రాల మరియు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలును పరిశీలించి వివరాలను పంపించాలని యం పి డి ఓ లను ఆదేశించారు.స్థానిక సంస్థల సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్ల జాబితాను ప్రచురించేందుకు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 11న ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.ఎం పీ.టి.సి ఓటర్ల జాబితా సంబంధిత మండల పరిషత్ కార్యాలయాలలో అందుబాటులో ఉంటుందనీ, జడ్పీటీసీ ఓటర్ల జాబితా జిల్లా పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వి సి హాల్ నుండి ఇంచార్జి డి ఆర్ ఓ.లవన్న, జిల్లా పంచాయతీ అధికారి యల్.ప్రభాకర్ రావు, జిల్లా కలెక్టరేట్ ఎలక్షన్ సెక్షన్ పర్యవేక్షకులు షఫి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగు భాష దినోత్సవం కోళోజి నారాయణరావు 112వ జయంతి వేడుకలు

## జిల్లా కలెక్టర్ కె. హరిత...

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం న్యూస్)



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాళోజి నారాయణరావు గారి 112వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కోళోజి నారాయణరావు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మాట్ రెవెన్యూ కలెక్టర్ డేవిడ్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అనిల్ యాదవ్ తెలంగాణ కాలుష్య నియంత్ర మండలి నోడల్ అధికారి భాస్కర్ మార్కెట్ ఛైర్మెన్ మంగ జడ్పీ సి.ఇవో తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగు భాష దిన్సోత్సవం కాళోజి నారాయణ రావు 112 జయంతి శుభాకాంక్షలు ఆమహనియుడి చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు కోళోజి నారాయణరావు గారి సేవలు, సమాజం పట్ల ఆయన చూపిన బాధ్యతాభావాన్ని స్మరించుకున్నారు. ప్రజల్లో సామాజిక చైతన్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కార్యక్రమంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రజలు రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారయ్యే విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్ఠించి, వినాయక నిమజ్జన సమయంలో నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు . ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కె. హరిత పేర్కొన్నారు. పర్యావరణహిత పద్ధతులను పాటించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరిస్తూ పర్యావరణ పరిరక్షణలో అందరు భాగస్వాములు కావాలని ఆమె అన్నారు అనంతరం కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో మట్టి వినాయకులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి హైమద్ జిల్లా రవాణా శాఖ అధికారి జిల్లా బాలల సంరక్షణ శాఖ అధికారి జిల్లా అధికారులు సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి ద్వారా పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

## నియోజకవర్గంలో 61 మందికి రూ 42,61,894 ఆర్థిక సాయం

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాజ్జి)

**తాడేపల్లిగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం)**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కూట మి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా విస్తృతంగా ఆర్థిక సహా యం అందిస్తోందని తెదే పా నియో జకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జున రావు (బాజ్జి) అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక తెదేపా కార్యాలయ ంలో బుధవారం ఆయన అధ్యక్షతన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 61 మంది లబ్ధిదారులకు మంజూరైన మొత్తం రూ.42,61,894 విలువైన చెక్కులను బాజ్జి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాజ్జి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులందరికి త్వరలోనే కొత్త పింఛన్లను మంజూరుచేయనుందని తెలిపారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రెండు, మూడు నెలలకు ఒకసారి అరకొరగా ఐదారు చెక్కులు మాత్రమే మంజూరయ్యేవని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నెలకు సుమారు వంద చెక్కులు అందిస్తూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఇంత పెద్ద సంఖ్యలో చెక్కులు ఒకేసారి మంజూరు కావడం ఎన్నడూ చూడలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవలు అందడంతో పాటు, చికిత్సకు అదనపు ఆర్థిక భారం ఏర్పడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం అందించడం వల్ల ఎంతోమంది పేదలకు ఊరట లభిస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకు భరోసాగా నిలుస్తోందని వివరించారు. ఈ కార్యక్రంలో ఆకాశపు స్వామి, పట్నాల రాంపండు, పరిమి రవి కుమార్, శనగన శ్రీనివాస్ గౌడ్, పరిమి వెంకట కృష్ణ, దాసరి అప్పన్న, పద్మనాభుని మురళి, సబ్బిళ్ళ కృష్ణమోహన్, మిద్దే కనకరావు, దాట్ల జగన్నాధం, విజయలక్ష్మి, కాకర్ల సుభద్ర తదితరులు పాల్గొన్నారు.





# వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు శ్రీను వాహనాన్ని ప్రారంభించిన వడ్డీ రఘురాం నాయుడు

**తాడేపల్లిగూడెం ప్రతినిది, సెప్టెంబరు 9 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం మండలంలోని మోదుగుంట గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇందుకు కారణం గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీను నూతనంగా కొనుగోలు చేసిన వాహనాన్ని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు ప్రారంభించి, కొద్దిదూరం నడపటమే. ఈ సందర్భంగా వాహనానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీనుకు వడ్డీ రఘురాం నాయుడు అభినందనలు తెలియజేసి, నూతన వాహనం ఆయనకు అన్ని విధాలా కలిసిరావాలని ఆకాంక్షించారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, గ్రామస్థాయిలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తున్న శ్రీనుకు నూతన వాహనం సమకూరడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీనివాస్ తానేటి అజయ్, ఎన్.విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సంబరాలలో ఇస్రంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు..

**దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజా విక్షణం**



ఎన్నో ఏళ్లుగా పరిష్కారం గాని కౌకుంట్ల నుండి ఇస్రంపల్లి మీదుగా నేషనల్ హైవే ఎన్ హెచ్44 వరకు డబుల్ రోడ్డును మరియు కౌకుంట్ల ఇస్రంపల్లి మధ్యలో బ్రిడ్జిను మరియు పెద్ద ముంగల్చేడ్ చెడు ఇస్రంపల్లి మధ్యలో హై లెవెల్ బ్రిడ్జిను మంజూరు చేయించి. ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చిన మనసున్న నాయకుడు. దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి,కి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు. అందుకని బుధవారం రాత్రి మండల పార్టీ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఎన్ హెచ్ -44 నుంచి ఇస్రంపల్లి, పెద్ద మునగాల చెడ్ మీదుగా కౌకుంట్ల వరకు రహదారి అభివృద్ధి, హెలబ్ నిర్మాణానికి రూ.35 కోట్లు కేటాయించారు.వెంకంపల్లి --రేకులంపల్లి మార్గంలో బ్రిడ్జికి రూ.1 కోటి 80 లక్షలు.దేవరకద్ర--ఆత్మకూర్ పిడబ్ల్యుడి రోడ్డులో కౌకుంట్ల--రాచాల, ఇస్రాంపల్లి వద్ద బ్రిడ్జికి రూ.5 కోట్ల 40 లక్షలు.ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ గాని ఎంతోమంది పాలకులు మారినప్పుడు గాని ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయినా కౌకుంట్ల ఇస్రంపల్లి బ్రిడ్జ్ మరియు ఇస్రంపల్లి పెద్దమంగళచెడ్ మధ్యలో ఉన్న వాగుపై హై లెవెల్ బ్రిడ్జ్ మంజూరు చేయించినందుకు ఈ ప్రాంత ప్రజలు, ఈ గ్రామాల ప్రజలు మీకు ఎల్లప్పుడూ కూడా రుణపడి ఉంటారు అన్న.ముఖ్యంగా వర్షాకాలంలో భారీ వర్షాలు పడినప్పుడు ఎంతో మంది ఈ రెండు వాగులలో పడి కొట్టుకపోయి మరణించిన సందర్బాలు, పశువులు కొట్టుకపోయిన సందర్భాలు, కరెంట్ పోల్స్, మోటార్లు, పైప్ లైన్స్ కొట్టుకపోయినా సందర్భాలు, ఎన్నో ఉన్నవి అన్న.ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అహర్నిశలు ఈ రోడ్ మరియు బ్రెజిలకై అహర్నిశలు శ్రమించి మంజూరు చేయించినందుకు గాను మీకు మరొకసారి కౌకుంట్ల, ఇస్రంపల్లి గ్రామాల ప్రజల తరపున అలాగే కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ తరపున మీకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాల కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.



# పుట్టపల్లి గ్రామంలో దారుణహత్య...





**దేవరకద్ర, సెప్టెంబర్ 9 ప్రజా విక్షణం**

కౌకుంట్ల మండలం పుట్టపల్లి గ్రామంలో బుధవారము ఒక వ్యక్తి దారుణ హత్య కు గురైన సంఘటన చోటు చేసుకోవడంతో గ్రామంలో తీవ్ర కళకళ రేగింది. గ్రామానికి చెందిన బీచ్ పల్లి ఉత్తన్న హత్యకు గురైనట్లు సమాచారం. మృతుడు మద్యం సేవించి తరచూ గొడవలకు దిగుతుండేవాడని స్థానికులు చెబుతున్నారు. సీఐ రామకృష్ణ, దేవరకద్ర ఎస్సై భాస్కర్ రెడ్డి,కథనం ప్రకారం పుట్టపల్లి గ్రామానికి చెందిన వెల్కమ్మ వారి కుటుంబ సభ్యులు కలిసి ఉత్తన్నతో అక్కడి వ్యక్తులకు గొడవ జరిగినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో ఇంట్లో ఉన్న మనుషులు ఉత్తన్నపై దాడి చేసి తీవ్రంగా కొట్టడంతో అతడు మృతి చెందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. హత్యకు దారి తీసిన అసలు కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు. ఉత్తన్న మద్యం సేవించి తరచు గొడవలకు దిగేవాడని స్థానికులు పేర్కొంటుండగా అదే వివాదం హత్యకు దారితీసిందా లేక ఘటన వెనుక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడి కానున్నాయి. ఈ ఘటనతో పుట్టపల్లి గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తెలంగాణ రైల్వే అభివృద్ధికి భారీ ఊతం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)**



సికింద్రాబాద్ (ఘట్‌కేసర్)-- కాజీపేట మధ్య 110 కిలో మీటర్ల మల్టీ ట్రాకింగ్ ప్రాజె క్టుకు కేంద్రం ఆమోదం తెలపడం పట్ల వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం గతంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా రూ.10,021 కోట్ల అంచనా వ్యయంతో 540 కిలోమీటర్ల మేర ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజె క్టులకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. సికిం ద్రాబాద్--కాజీపేట మల్టీ ట్రాకింగ్‌తో రైళ్ల రద్దీ తగ్గి, ప్రయాణికులు, సరు కు రవాణా సామర్థ్యం పెరు గుతుందని పేర్కొన్నారు.యాదగిరిగుట్ట, భువనగిరి తదితర పర్యాటక ప్రాంతా లకు కనెక్టివిటీ మెరుగు పడటంతో పాటు పరిశ్రమ లు, వ్యాపారం, ఉపాధి అవకాశాలకు ఊతం లభి స్తుందని కడియం కావ్య తెలిపారు. ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# జంగారెడ్డిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడాలో భారీ గోల్డ్ లోన్ కుంభకోణం

## అధికారుల అక్రమాలు బట్టబయలు.. విధుల దుర్వినియోగం, నిర్లక్ష్యంతోనే మోసం!

**జంగారెడ్డిగూడెం సెప్టెంబర్ 09(ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖలో జరిగిన భారీ గోల్డ్ లోన్ మోసం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. బ్యాంకు అధికారుల తీవ్ర నిర్లక్ష్యం, విధుల్లో తీవ్రమైన దుర్వినియోగం కారణంగానే ఈ కుంభకోణం జరిగింది. ఈ ఘటనకు బాధ్యులైన బ్యాంకు అధికారులను పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. ఈ దారుణ మోసానికి సంబంధించి జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లో చట్టపరంగా కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం క్రైమ్ నంబర్ 198/2026 నమోదు చేసి, బి.ఎన్.ఎస్. చట్టంలోని సెక్షన్లు 318(4), 316(5), 336(3), 305(ఏ) మరియు 61(2) ల కింద కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ గోల్డ్ లోన్ కుంభకోణంలో ప్రమేయం ఉన్నట్టు గుర్తించి పోలీసులు నిందితుల జాబితాను విడుదల చేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా జంగారెడ్డిగూడెం శాఖలో గోల్డ్ అప్రైజర్‌గా పనిచేసిన ఎ-1 చలపాక రాజు, బ్రాంచ్ మేనేజర్ ఎ-2 కుమారపు భాస్కరరావు, జాయింట్ మేనేజర్ ఎ-3, అలాగే బ్యాంక్ క్రెడిట్ ఆఫీసర్ ఎ-4 జంగల సాయిరాజ్‌లను నిందితులుగా చేర్చారు. పోలీసుల విచారణలో అత్యంత విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. గోల్డ్ అప్రైజర్‌గా పనిచేస్తున్న ఎ-1 చలపాక రాజు అంతకుముందు ఎప్పుడూ బ్యాంకులో ఎలాంటి మోసాలకు పాల్పడలేదని తేలింది. కానీ, ఎప్పుడైతే ప్రస్తుత అధికారులు ఎ-2, ఎ-3, ఎ-4 లు ఆ బ్రాంచ్‌కు బదిలీపై వచ్చారో, అప్పటి నుంచే ఈ అక్రమాలు ప్రారంభమైనట్లు స్పష్టమైంది. వీరందరూ ఒక పథకం ప్రకారం కుమ్మక్కై, బ్యాంకు నిబంధనలను గాలికి వదిలేసి, తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ బ్యాంకును మరియు అమాయక ఖాతాదారులను నిలువునా మోసగించినట్లు పోలీసుల దర్యాప్తులో స్పష్టంగా వెల్లడైంది. బ్యాంకులో ఈ విధంగా గోల్డ్ లోన్ల పేరుతో ఇంకెవరినైనా మోసం చేశారా, అలాగే ఈ కుంభకోణంలో ఇంకా ఎవరి ప్రమేయం ఉందనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. ఈ సంఘటనతో బ్యాంకు ఖాతాదారులు ఒక్కసారిగా ఆందోళనకు గురవుతున్నారు.



# లెక్టరేట్ ఆవరణలో నూతన పార్కింగ్ సదుపాయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె. హరిత..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 09(ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ?కలెక్టరేట్ ప్రాంగణానికి వచ్చే ప్రజలు, అధికారులు మరియు సిబ్బంది సౌకర్యార్థం ఆఫీసు ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన కార్ మరియు మోటారు సైకిల్ పార్కింగ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత ప్రారంభించారు.?కలెక్టరేట్‌కు ప్రతినిత్యం అనేక మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, వివిధ పనుల నిమిత్తం వస్తుంటారని, వాహనాల నిలుపుదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ ప్రత్యేక పార్కింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.?ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మర్మాట్ రెవెన్యూ కలెక్టర్ ఎం డేవిడ్ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అనిల్ యాదవ్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మంగ, , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. దత్తరావు గారితో పాటు వివిధ శాఖల అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# కిట్స్ వరంగల్ విద్యార్థులకు బహుళజాతి కంపెనీలో ఉద్యోగాలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)**

కిట్స్ వరంగల్‌కు చెందిన ఈఈఈ విభాగం బీటెక్ చివరి సంవత్సరం చదువు తున్న ఏడుగురు విద్యార్థు లు హైదరాబాద్‌కు చెందిన యథ్వా ఎనర్జీ సొల్యూష న్స్ కంపెనీలో టెస్ట్ ఇంజ నీర్ ఉద్యోగాలకు ఎంపిక య్యారు. సెప్టెంబర్ 3న నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్, ఇంటర్వ్యూ ద్వారా విద్యా ర్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో అకుల నాగరాణి, పోల రాహుల్, బొడ్డుల నీరజ్, నాగుల నీరజ్, కొత్త భగవాన్ రెడ్డి, సోమ చంద్ర తేజ్, తుమ్మ మణి రిత్విక్ ఉన్నారు.విద్యార్థుల ప్రతిభను కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారా యణ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తదితరులు అభినందిం చారు. భవిష్యత్‌లో మరి న్ని ప్రముఖ కంపెనీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.



ప్రజావీక్షణం
దినపత్రిక

# కాళోజీ ఆశయాలను భావితరాలకు అందించాలి

## - భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 9(ప్రజా వీక్షణం):

ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ భాష సాహిత్యం సంస్కృతి సామాజిక చైతన్యానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. కాళోజీ కేవలం కవి మాత్రమే కాకుండా సామాజిక ఉద్యమకారుడిగా ప్రజా చైతన్యవేత్తగా తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ మాండలిక భాషలో సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తూ సాధారణ ప్రజల జీవితాలు వారి కష్టాలు ఆశలు ఆకాంక్షలను తన రచనల్లో ప్రతిబింబించినందుకే ఆయనకు ప్రజాకవి అనే బిరుదు లభించిందని అన్నారు. కాళోజీ రచనలు ప్రజల్లో ధైర్యాన్ని సామాజిక అవగాహనను చైతన్యాన్ని పెంపొందించాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తన కవిత్వం ద్వారా సమాజం ముందుకు తీసుకువచ్చి మార్పు కోసం కృషి చేశారని గుర్తుచేశారు. సమాజంలోని అన్యాయాలు అసమానతలపై తన రచనల ద్వారా గళమెత్తిన కాళోజీ ఆలోచనలు నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు. కాళోజీ నారాయణరావు సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు. కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఆయనకు లభించిన అత్యున్నత గౌరవమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ భాష సాహిత్యం సంప్రదాయాలు సంస్కృతిపై ప్రజల్లో మరింత అవగాహన పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత కాళోజీ రచనలు ఆయన జీవితం ప్రజా ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్రను తెలుసుకోవాలని సూచించారు. తెలంగాణ భాషా వైభవాన్ని సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ కాళోజీ చూపిన ప్రజా చైతన్య మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పద్మావతి, కలెక్టరేట్ ఏఓ అనంత రామకృష్ణ, సీపీఓ సునీత, ఓఎస్డీ వెంకటరమణతో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దమ్మపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం పర్యటన

దమ్మపేట, సెప్టెంబర్ 09:(ప్రజా వీక్షణం)

దమ్మపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొని బిజీగా గడిపారు. ఇందులో భాగంగా మండలంలోని గోర్రెగుట్ట శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అదే దేవస్థానం వద్ద కొమ్ముగూడెం గ్రామానికి చెందిన కీసరి శ్రీను - నాగమణి దంపతుల కుమార్తె వెంకటలక్ష్మి, కిరణ్‌ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను సోయం లక్ష్మి తిరుపతమ్మ, వీరభద్రం దంపతులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, దమ్మపేట మండలం మంధలపల్లి గ్రామానికి చెందిన ధారా రంగారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారనే విషయం తెలుసుకుని వారి నివాసానికి చేరుకున్నారు. ధారా రంగారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రంగారావు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వారికి తగిన మనోధైర్యం నింపారు. ఈ పర్యటన మరియు వివిధ కార్యక్రమాలలో మాజీ ఎంపీపీ సున్నం లలిత, మాజీ సర్పంచ్ చెపా రాఘవయ్య, ఊకే బుల్లిబాబు, పాయం సూర్యం, గుండి సూర్యం, కోర్సా వెంకటేష్, పాకనాటి శ్రీను, కనపర్తి ధర్మారావు, సోయం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచవ్యాప్తంగా టీడీపీ బలోపేతమే లక్ష్యం

## ఎన్ ఆర్ ఐ గ్లోబల్ టీడీపీ నూతన కార్యవర్గానికి ఘనంగా ప్రమాణస్వీకారం

## సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం)

అమరావతి ప్రపంచవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఎన్ ఆర్ ఐ టీడీపీ కార్యకర్తలు, నాయకుల పాత్ర కీలకమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. అమరావతిలో నిర్వహించిన ఎన్ ఆర్ ఐ గ్లోబల్ టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆమె పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ దేశాల నుంచి అమరావతికి విచ్చేసిన ఎన్ ఆర్ ఐ గ్లోబల్ టీడీపీ కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా ఎంపికైన సభ్యులతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేయించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి చేరువ చేయడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యాన్ని మరింత పెంచే దిశగా గ్లోబల్ టీడీపీ కార్యవర్గం పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి ఎన్ ఆర్ ఐ విభాగం ఎప్పటి నుంచో బలమైన అండగా నిలుస్తోందని, పార్టీ కోసం విదేశాల్లో ఉంటూనే కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్త అభినందనీయుడని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఈ ప్రగతి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లడంలో ఎన్ ఆర్ ఐ టీడీపీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. విదేశాల్లోని తెలుగు ప్రజలను రాష్ట్ర అభివృద్ధితో అనుసంధానం చేస్తూ, 'ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రవాసాంధ్రుల భాగస్వామ్యం' అనే స్ఫూర్తితో గ్లోబల్ టీడీపీ ముందుకు సాగాలని ఆమె సూచించారు. నూతన కార్యవర్గ సభ్యులకు మరోసారి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సౌమ్య.. పార్టీని అంతర్జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.



# చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు కొత్తపల్లి నరేష్ అరెస్ట్

## నిందితుడు నుంచి రూ.25 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

## మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన తాడేపల్లిగూడెం డిఎస్పి రవిచంద్ర

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబరు 9 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పట్టణంలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు కొత్తపల్లి నరేష్ ను అరెస్టు చేశామని తాడేపల్లిగూడెం డిఎస్పి రవిచంద్ర తెలిపారు. నిందితుడు నుంచి స్కూటర్ తో పాటు రూ.25 లక్షల విలువైన బంగారం, వెండిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రవిచంద్ర వివరాలను వెల్లడించారు. ఆగస్టు 1న జైలు నుంచి విడుదలైన నరసాపురానికి చెందిన కొత్తపల్లి నరేష్ వారం రోజులకే తిరిగి చోరీలకు పాల్పడటం ప్రారంభించాడని చెప్పారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీతో పాటు రేలంగి చిత్రం మందిర్ సమీపంలోని ఇళ్లలో చోరీలకు పాల్పడి బంగారం, వెండిని గత నెలలో అపహరించుకుపోయాడని తెలిపారు. చోరీ చేసిన సొత్తును విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా నిందితుడిని అరెస్ట్ చేశామని చెప్పారు. నిందితుడి నుంచి 151 గ్రాముల బంగారం, 967 గ్రాముల వెండి, ఒక స్కూటీ స్వాధీనం చేసుకున్నామని, వీటి మొత్తం విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. నరేష్ గతంలోనూ పలు చోరీ కేసుల్లో నిందితుడిగా పట్టుబడి జైలు జీవితాన్ని గడిపాడని వెల్లడించారు. నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా పనిచేసిన సిఐలు, ఎస్సైలు, సహకరించిన కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ప్రత్యేకంగా అభినందించారని డీఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీఐలు బోనం ఆదిప్రసాద్, బి.శ్రీనివాస్, జె.వెంకటరమణ, డి.వెంకటేశ్వరరావు, ఎస్సై వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయురాలుకు జిల్లా స్థాయి గౌరవం... సర్పంచ్ అభినందనలు..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని బారెగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని శివపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు స్వప్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పాలనాధికారి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోట వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ శివపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న స్వప్నగారికి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తింపు రావడం బారెగూడ గ్రామ పంచాయతీకి గర్వకారణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆమె సేవలకు దక్కిన గౌరవానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ఆమె మరిన్ని విజయాలు సాధించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు హరీష్, మాజీ వార్డు సభ్యులు హన్మంతు, గోపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గంలో మిన్నంటిన "నిజం గెలిచింది" సంబరాలు..

## ఏడు మండలాల్లో 53 దీపాలతో అట్టహాసంగా క్యాండిల్ ప్రదర్శన!

పోలవరం, సెప్టెంబర్ 09:(ప్రజా వీక్షణం)

పోలవరం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "నిజం గెలిచింది" వేడుకలను అత్యంత ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యాండిల్స్ వెలిగించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ధర్మమే ఎప్పటికీ గెలుస్తుందని, నిజాన్ని ఎవరూ అణచివేయలేరని చాటిచెప్పేలా ఈ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. అలాగే ?ఏడు మండలాల్లోనూ హోరెత్తిన సంబరాలు ఘనంగా జరిగాయి. పోలవరం నియోజకవర్గంలోని వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి, టి.నర్సాపురం, బుట్టాయగూడెం, కొయ్యలగూడెం మరియు పోలవరం మండలాల్లోని ప్రధాన కేంద్రాల్లో ఈ కార్యక్రమం కనులపండువగా జరిగింది. ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ద్వితీయ శ్రేణి నాయకుల సమక్షంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 53 దీపాలతో తమ మద్దతును, సంఘీభావాన్ని ప్రకటించారు. నియోజకవర్గమంతా విద్యుత్ కాంతులతో, దీపాల వెలుగులతో కళకళలాడింది. ?పోలవరంలో ఘనంగా ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు పర్యవేక్షణ పోలవరం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు స్వయంగా పాల్గొని దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు స్థానిక నాయకులు మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, అడ్డంకులు ఎదురైనా చివరికి నిజమే గెలుస్తుందని, ప్రజల పక్షాన నిలబడే ధర్మానికి ఎప్పటికీ ఓటమి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలకు పార్టీ నాయకులు ధైర్యాన్ని, భరోసాని ఇస్తూ ముందుకు సాగారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు, ప్రజలు ఈ క్యాండిల్ ప్రదర్శన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ కేరింతలు కొడుతూ, నినాదాలు చేస్తూ కార్యకర్తలు ఈ విజయోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత గట్టిగా పోరాడుతామని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు పునరుద్ఘాటించారు.



# బుట్టాయిగూడెంలో ఘనంగా వైయస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం!

బుట్టాయిగూడెం సెప్టెంబర్ 09(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం గ్రామంలో ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిత్యవసర పార్టీ కార్యకర్తల సమావేశాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా సాగిన ఈ సమావేశానికి పోలవరం నియోజకవర్గ వైయస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ముఖ్య అతిథిగా విచ్చేయగా, ఆయనతో పాటు కొయ్యలగూడెం నాయకులు ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు గంటా శ్రీను, జిల్లా నాయకులు చిడిపి రవి, నియోజకవర్గ నాయకులు చంద్రం, గంట రమేష్, దూలపల్లి కాంతారావు, పట్టీ మరియు కొయ్యలగూడెం వైయస్సార్‌సీపీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ పూలపల్లి రవి కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.



# నందిగామ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా చవట నాగేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక

## రెండోసారి ఏకగ్రీవంగా చవట నాగేశ్వరరావు ఎన్నిక

## నందిగామ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం నూతన బాధ్యులకు జిల్లా సంఘం నేతల అభినందనలు

నందిగామ సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్నంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా చవట నాగేశ్వరరావు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా ప్రధాన కార్యదర్శులుగా పబ్బతి సీతారామ గుప్తా, మహంకాళి చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుక్కడపు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కాజా రవికుమార్, కోశాధికారి కొత్తమాస్ రామారావు హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నందిగామ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ మారం అమరయ్య, ఆలయ ప్రధాన కార్యదర్శి వనమా నరసింహారావు, కోశాధికారి మారం సత్యనారాయణ ఎం.డి.తో పాటు మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. మండల ఆర్యవైశ్య సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని సంఘ సభ్యులు విజయవంతం చేశారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# తెలంగాణ భాషకు గౌరవ ప్రతీక కాళోజి..

## మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి...

**దేవరకద్ర , సెప్టెంబర్ 9 ప్రజా వి క్షణం**

బడి పలుకుల భాష కాదు.. పలుకు బడుల భాష కావాలని ప్రజల భాషకు గౌరవాన్ని తీసుకొచ్చిన ప్రజాకవి, ధిక్కార స్వరం కాళోజి నారాయణరావు అని మున్సిపల్ చైర్పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, అన్నారు బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించారు. తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆమెమాట్లాడారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర వలస పాలకుల ఏలుబడిలో తెలంగాణ భాష అపహాస్యం అవుతున్న సందర్భంలో తన వాడి వేడి ధిక్కార స్వరంతో తెలంగాణ భాష గొప్పతనాన్ని తెలియజేసి ప్రజల్లో తెలంగాణ భాషా చైతన్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడనిఆమె కొనియాడారు. అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అని అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడని చాటి చెప్పిన ధైర్యశాలి , అన్నపు రాశులు ఒకచోట ...ఆకలి మంటలు ఒకచోట అంటూ, పెట్టుబడిదారీ విధానాన్ని ఎండగట్టిన సంస్కరణవాది కాళోజీ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నరేష్ బాబు, శంకర్ నాయక్, సిబ్బంది వారు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బాపట్ల టీడీపీ కార్యాలయంలో ' నిజం గెలిచింది ' కొవ్వత్తుల నిరసన ప్రదర్శన

**బాపట్ల : సెప్టెంబర్ 9 ( ప్రజా వీక్షణం )**

మా నాయకుడి పైన కుట్ర పూరితంగా సరిగ్గా మూడేళ్ల క్రితం ఇదే రోజు రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా పెట్టించిన తప్పుడు కేసులో నారా చంద్రబాబు నాయుడిని అర్ధరాత్రి వేళ అన్యాయంగా అరెస్ట్ చేసి, 53 రోజుల పాటు జైలులో నిర్బంధించారు. ఆనాడు జరిగిన ఆ చీకటి రోజును నిరసిస్తూ... నేడు 'నిజం గెలిచింది' అనే నినాదంతో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు "నిజం గెలిచింది" అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, బాపట్ల నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు కిషోర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి ఆంధ్రయ,క్లస్టర్ ఇంచార్జ్లు, యూనిట్ ఇంచార్జ్లు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం..వ్యక్తి అరెస్ట్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)**

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పి స్తానని నమ్మించి నిరుద్యోగ యువత నుంచి భారీగా నగదు, బంగారం, విద్యా సర్టిఫికెట్లు వసూలు చేసిన మెట్టు ప్రవీణ్ కుమార్ (41) ను కాజీపేట పోలీసులు అరెస్ట్ చేశారు.ాజూశీతీం ాబశ్ఖు, చీజజ ాబశ్ఖు, దీుఎఎఎశీశీతీ =వఎతీబఱఎవత్ పేర్లతో మోసం చేసినట్లు పోలీ సులు తెలిపారు. నకిలీ ాజూజూశీఱఅ్ఎవత్ ాతీఎవతీం, వీవఎశీతీుఅఎబఎం తయారు చేసి, మెడికల్ టెస్టులు, పోలీస్ వెరిఫికే షన్ నిర్వహించినట్లు నటించి బాధితులను నమ్మించినట్లు వెల్లడించా రు. ఇప్పటివరకు సుమారు రూ.85 లక్షల నగదు, 4 తులాల బంగారం వసూలు చేసినట్లు గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి రూ.18.22 లక్షల విలువైన నగదు, కారు, ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లు, బాధితుల అసలు సర్టిఫికెట్లు, నకిలీ నియామక పత్రాలు స్వాధీ నం చేసుకున్నారు.మరింత మంది బాధితులు ఉన్నారా, ఈ మోసంలో మరెవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నా రు. ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే అప్రమత్తంగా ఉండాలని కాజీపేట పోలీసులు సూచించారు.




# పోలవరం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం:..

**రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**రోడ్లు, పాఠశాలలు, మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించిన పోలవరం ఎమ్మెల్యే**

**నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి లోకేష్ హామీ**

**పోలవరంలో వేగవంతం కానున్న అభివృద్ధి కార్యక్రమాలు**

**పోలవరం క్యాంపు కార్యాలయం, సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్‌ను పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు అత్యంత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు మరియు ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధానాంశంగా పలు కీలక విషయాలపై ఇరువురి మధ్య అత్యంత సుదీర్ఘంగా మరియు సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ భేటీలో అడుగులు వేయడం విశేషం. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గంలో నెలకొన్న క్షేత్రస్థాయి పరిస్థితులను, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంత్రి నారా లోకేష్‌కు పూసగుచ్చినట్లు వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అన్ని వసతులు సమకూరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలను కలుపుతూ ప్రధాన రహదారుల నిర్మాణం, దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి రవాణా వ్యవస్థను మెరుగుపరచడంపై సుదీర్ఘంగా చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగైతేనే ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తెచ్చారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, డిజిటల్ విద్య, భవనాల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేలా పాఠశాలలను తీర్చిదిద్దడానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన గ్రామాలు మరియు మారుమూల ప్రాంతాలకు సురక్షితమైన



తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా, అసంపూర్తిగా నిలిచిపోయిన మౌలిక వసతుల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా స్వయం ఉపాధి పథకాలు, కుటీర పరిశ్రమలు మరియు స్థానిక వనరులను సద్వినియోగం చేసుకునే విధానాలపై కూడా చర్చించారు. పోలవరం నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వివరించిన అభివృద్ధి ప్రణాళికలను మంత్రి నారా లోకేష్ ఎంతో సానుకూలంగా స్వాగతించారు. పోలవరం ప్రాంత ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని, ఈ నియోజకవర్గానికి ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రతిపాదించిన రహదారులు, పాఠశాలల అభివృద్ధి మరియు మౌలిక వసతుల కల్పనకు తక్షణమే ఆమోదం తెలిపి, అవసరమైన నిధులను మంజూరు చేయిస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. మంత్రి నారా లోకేష్‌తో జరిగిన ఈ సత్సంబంధాల భేటీ ద్వారా పోలవరం నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో అభివృద్ధి పరుగులు పెట్టనుందని నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేస్తున్న నిరంతర కృషితో పోలవరం రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి..







## రాష్ట్ర యువజన,పర్యాటక, సాంస్కృతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్.

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అన్ని జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర యువజన, పర్యాటక, సాంస్కృతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యాటక రంగం అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపై ఆమె ఇతర ఉన్నతాధికారుల తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాల్లోని అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి ప్రతి జిల్లాకు నోడల్ పర్యాటక అధికారులను నియమించాలన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల ద్వారా సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. అన్ని పర్యాటక ప్రాంతాల్లో తాగునీరు, ఆహార పదార్థాలు, ముఖ్య పట్టణాల నుంచి రవాణా సౌకర్యం, మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, భద్రత, పార్కింగ్, పారిశుద్ధ్యం, తదితర సౌకర్యాలు మెరుగ్గా ఉండాలన్నారు. సినిమాల చిత్రీకరణకు అనుకూలమైన ప్రాంతాలు గుర్తించి, అభివృద్ధిపరచాలన్నారు. త్వరలో రానున్న ప్రపంచ పర్యాటక దినోత్సవా న్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని తెలిపారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్ట ర్ యువరాజ్ మర్మాట్ ట్రేని కలెక్టర్ జోస్తిన్ జోయిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ కలెక్టర్ కె హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ,జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు పర్యాటక రంగం అంశంపై పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అన్ని పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు తగిన వసతులు కల్పించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ వీసీలో టూరిజాం శాఖ అధికారి అశ్వక్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం 2026-27 ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు..

## జిల్లా కలెక్టర్ కె.హరిత

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వానాకాలం 2026-27 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక వసతులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. జిల్లాలో ధాన్యం నిల్వకు అవసరమైన గోదాములను వెంటనే గుర్తించి సిద్ధంగా ఉండాలని సూచించారు. సంబంధిత ఏజెన్సీ లతో ముందస్తు సమావేశాలు నిర్వహించి సమర్థ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితులలోనూ లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయరాదని, ఎత్తైన,చదును ప్రదేశాలను ఎంపిక చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకొని అక్టోబర్ 1వ తేదీ నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం సంబంధిత వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేసి, అందులో కేటాయించిన 16 ప్రశ్నలకు సంబంధించిన నిజ సమయం తెలిపే ఫోటోలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని తెలిపారు. గత సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం, గన్నీ సంచుల లెక్కలు సరిచూడటం ప్రక్రియను సంబంధిత కొనుగోలు ఏజెన్సీలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గత సీజన్‌కు సంబంధించిన లెక్కలు పూర్తిగా సరిచేసిన తర్వాతే తదుపరి సీజన్‌కు




సంబంధించిన అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. వానాకాలం 2026-27 సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని, ధాన్యం రవాణాకు సంబంధించిన వాహన వివరాలు, గన్నీ సంచుల నిల్వ, ధాన్యం రవాణా చేసే లారీలకు ప్రణాళిక సిద్ధం చేయడంతో పాటు నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. రైతులకు సకాలంలో, పారదర్శకంగా ధాన్యం కొనుగోలు సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, కొనుగోలు ఏజెన్సీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

GENERAL NEWS

10 గురువారం సెప్టెంబర్ 2026

10

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం
దినపత్రిక

# అర్హులైన లబ్ధిదారులకు రుణాలు సకాలంలో అందించాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)**

అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకు రుణాలు సకాలం లో అందేలా చర్యలు తీసుకోవాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి బ్యాంకర్లు, అధికారులను ఆదేశించా రు. హనుమకొండ కలెక్ట రేట్‌లో బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులతో నిర్వ హించిన జిల్లా సంప్రదింపు ల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం లో రుణాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, ముద్ర రుణాలు, సోలార్ యూనిట్లు, చిన్నతరహా పరిశ్రమలు, మహిళా స్వ యం సహాయక సంఘా లకు రుణాలు అందిం చాలని సూచించారు. జిల్లా వార్షిక రుణ లక్ష్యంలో మొదటి త్రైమాసికంలో రూ. 2,939 కోట్లు (33 శాతం) రుణాలు మంజూర య్యాయని తెలిపారు. నిర్దేశిత గడువులో వార్షిక లక్ష్యాన్ని పూర్తి చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు.




# పర్యాటక అభివృద్ధికి మూడేళ్ల కార్యాచరణ ప్రణాళిక

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)**

ప్రతి జిల్లాలో పర్యాటక సామర్థ్యాన్ని గుర్తించి మూడేళ్ల సమగ్ర కార్యా చరణ ప్రణాళిక రూపొం దించి అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పర్యాటక అభివృద్ధి, జ్ఞాన భారతం మిషన్‌పై నిర్వ హించిన వీడియో కాన్ఫరె న్స్‌లో హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిం చాలని సూచించారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జ్ఞాన భారతం మిషన్‌లో భాగంగా ప్రాచీన గ్రంథాలు, మాన్యుస్క్రిప్టు లను గుర్తించి డిజిటలైజ్ చేయాలని, పీపీపీ విధానం లో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించి పర్యాటక ప్రాజెక్టు లను అభివృద్ధి చేయాలని వాణి ప్రసాద్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా టూరిజం శాఖ అధికారి శివాజీ పాల్గొన్నారు.



# ఖో-ఖోలో పీటీజీ విద్యార్థుల సత్తా.. జోనల్ పోటీలకు ఎంపిక...

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 09 (ప్రజా వీ క్షణం న్యూస్)**

ఆసిఫాబాద్ జిల్లా స్థాయి ఖో-ఖో పోటీల్లో ఆసిఫాబాద్ పీటీజీ బాయ్స్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. త్వరలో ఆదిలాబాద్‌లో జరగనున్న జోనల్ పోటీల్లో ఆసిఫాబాద్ జిల్లా తరఫున విద్యార్థులు పాల్గొననున్నారు. అండర్-14 విభాగంలో ఆత్రం మహేష్, విజయ్, అండర్-17 విభాగంలో ఏ. మహేందర్, సంతోష్, అనిల్ ఎంపికయ్యారు. విద్యార్థుల ప్రతిభను ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమాచారి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ గణేష్, పీడీ సారంగపాణి, పీఈటీ హైదర్, ఉపాధ్యాయులు అభినందించారు. జోనల్ స్థాయిలోనూ సత్తా చాటి పాఠశాలకు, జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# వేలాదిమందితో లోక్‌భవన్‌ను ముట్టడించిన బీఎస్పీ

## ఉద్రిక్త పరిస్థితుల అనంతరం బీఎస్పీ నాయకులను సాయంత్రం కలిసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

## దళితులపై దాడులు, హత్యలు,సామాజిక వివక్షపై గవర్నర్‌కు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఫిర్యాదు

**విజయవాడ : సెప్టెంబర్ 9 ( ప్రజా వీక్షణం )**

రాష్ట్రంలో దళితులు, బహుజనులపై జరుగుతున్న హత్యలు, దాడులు,అణచివేతలు, సామాజిక వివక్షకు నిరసనగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ నాయకత్వంలో వేలాదిమంది బీఎస్పీ కార్యకర్తలు,నాయకులు ఈరోజు ఉదయం ఆంధ్రప్రదేశ్ లోక్‌భవన్‌ను భారీగా ముట్టడించారు. దళితులకు రక్షణ కల్పించడంలో,బాధితులకు సకాలంలో న్యాయం అందించడంలో ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం విఫలమవుతున్న తీరును నిరసిస్తూ బీఎస్పీ శ్రేణులు పెద్ద ఎత్తున లోక్‌భవన్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు భారీగా మోహరించి బీఎస్పీ కార్యకర్తలను అడ్డుకోవడంతో పోలీసులు--బీఎస్పీ శ్రేణుల మధ్య తీవ్ర తోపులాటలు, ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పలువురు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని నిర్బంధించారు. అయినప్పటికీ బీఎస్పీ నాయకులు,కార్యకర్తలు వెనక్కి తగ్గకుండా దళితుల హక్కులు,భద్రత,న్యాయం కోసం తమ నిరసనను కొనసాగించారు. వేలాదిమంది బీఎస్పీ శ్రేణులు ఒకే గొంతుతో దళితులపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని, బాధితులకు తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం జరిగిన ఉద్రిక్త లోక్‌భవన్ ముట్టడి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ నాయకత్వంలోని బీఎస్పీ ముఖ్య నాయకులను లోక్‌భవన్‌లో సమావేశానికి ఆహ్వానించి మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న హత్యలు,దాడులు, వేధింపులు, సామాజిక వివక్ష, దళితులపై దాడుల కేసుల్లో పోలీసుల జాప్యం, బాధితులకు న్యాయం అందకపోవడం,నిందితులపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వంటి పలు కీలక



అంశాలను బీఎస్పీ నాయకులు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా దళితులపై దాడులు జరిగినప్పుడు కేసుల నమోదు నుంచి దర్యాప్తు వరకు జరుగుతున్న జాప్యం, బాధిత కుటుంబాలకు భద్రత కల్పించాల్సిన అవసరం, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతపై బీఎస్పీ నాయకులు గవర్నర్‌కు వివరించారు. బీఎస్పీ నాయకులు ప్రస్తావించిన అంశాలపై గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారు సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన నివేదికను ప్రభుత్వాన్ని కోరుతానని గవర్నర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ.....రాష్ట్రంలో దళితులు భయపడే పరిస్థితి ఉండకూడదని,రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలని అన్నారు. దళితులపై దాడులు జరిగినప్పుడు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పోలీసులు చట్టప్రకారం వ్యవహరించాలని డిమాండ్ చేశారు. "దళితులపై దాడులు జరుగుతుంటే బీఎస్పీ చూస్తూ ఊరుకోదు. బాధితులకు న్యాయం జరిగే వరకు, దళితులు--బహుజనులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, భద్రత కల్పించే వరకు బహుజన్ సమాజ్ పార్టీ పోరాటం ఆపదు" అని బందెల గౌతమ్ కుమార్ స్పష్టం చేశారు. ఉదయం వేలాదిమంది బీఎస్పీ శ్రేణులతో లోక్‌భవన్ ముట్టడి, అనంతరం అదే రోజు సాయంత్రం గవర్నర్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ మరియు ముఖ్య నాయకులతో సమావేశం కావడం దళితుల సమస్యలపై బీఎస్పీ చేపట్టిన ఉద్యమానికి లభించిన ప్రాధాన్యతను స్పష్టం చేస్తుందని బీఎస్పీ నాయకులు తెలిపారు.

# బొర్రంపాలెంలో అట్టహాసంగా 'ఇంటింటా తెలుగుదేశం' కార్యక్రమం!

## గండబోయిన వెంకట్రావు ఆధ్వర్యంలో 65, 66, 67, 68 బూత్‌లలో హోరెత్తిన ప్రచారం!

## గ్రామ ప్రజల నుంచి అపూర్వ స్పందన.. కదిలివచ్చిన టీడీపీ ముఖ్య నేతలు, శ్రేణులు!

**బొర్రంపాలెం సెప్టెంబర్ 09(ప్రజా వీక్షణం)**

తెలుగుదేశం పార్టీ (టీడీపీ ) శ్రేణులు ప్రజలే ఊపిరిగా ముందుకు సాగుతున్నాయి. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు, పార్టీ బలోపేతమే లక్ష్యంగా బొర్రంపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటా తెలుగుదేశం' (డోర్ టు డోర్) కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, విజయవంతంగా కొనసాగింది. బొర్రంపాలెం గ్రామానికి చెందిన 65, 66, 67 మరియు 68 బూత్‌ల పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి అనూహ్య స్పందన, అపూర్వ స్వాగతం లభించింది. తెలుగుదేశం పార్టీ కీలక నాయకులు గండబోయిన వెంకట్రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అద్భుతం ఆసక్తికరంగా సాగింది. బూత్ వారీగా ప్రతి ఇంటి గడపకూ వెళ్లిన నాయకులు, స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎలుగెత్తి చాటుతూ, భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ ద్వారా ప్రజలకు అందే సంక్షేమ



పథకాలు, అభివృద్ధి భరోసాలను ఇంటింటికీ వివరించారు. ఈ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు సైతం సైనికుల్లా కష్టపడి పనిచేశారు. గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా గ్రామ కమిటీ అధ్యక్షులు శివంగుల సత్యనారాయణ గారు కార్యకర్తలకు తగిన దిశానిర్దేశం చేస్తూ ముందుండి నడిపించారు. సొసైటీ డైరెక్టర్ వెదుళ్ల వెంకటేశ్వరరావు గారు ప్రజలతో మమేకమై ప్రచారాన్ని హోరెత్తించగా, క్లస్టర్ ఇంచార్జ్ బచ్చల వెంకటేశ్వరరావు గారు ప్రచార సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాయకుల్లో ఉత్సాహం నింపారు. నాయకులు, స్థానిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పసుపు కండువాలతో తరలిరావడంతో బొర్రంపాలెం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. జై తెలుగుదేశం నినాదాలతో గ్రామ వీధులు మార్మోగాయి. ప్రతి ఒక్కరూ పార్టీ విజయమే లక్ష్యంగా శ్రమించాలని, రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, వార్డు సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# బొల్లారం272 అభివృద్ధిపై కమిషనర్ సృజన ఐఏఎస్ ప్రత్యేక దృష్టి





## అన్ని రాజకీయ పక్షాలకు చెందిన వివిధ ప్రజాప్రతినిధులతో చర్చించడం జరిగింది

**పటాన్ చేరు : సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం)**

ఈరోజు ఉదయం గం.8.00 లకు ప్రజా పాలన - ప్రగతి నివేదిక ( రజీజు జాన్ రజీజు హౌజ్) కార్యక్రమంలో భాగంగా శ్రీమతి సృజన గారు కమిషనర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బొల్లారం మున్సిపాలిటీని సందర్శించారు. బొల్లారం మున్సిపాలిటీ చేపట్టిన, చేపడుతున్న మరియు చేపట్టవలసిన పారిశుధ్య, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల గురించి అన్ని రాజకీయ పక్షాలకు చెందిన వివిధ ప్రజాప్రతినిధులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ వి చంద్రారెడ్డి , మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి , పుల్లగుర్ల జైపాల్ రెడ్డి , ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ రావు , జనరల్ సెక్రెటరీ రాయుడు , ఆనంద్ కృష్ణారెడ్డి , మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్ , పుల్లగుర్ల నరేందర్ రెడ్డి , కౌన్సిలర్ సాయి కిరణ్ రెడ్డి , తదితర ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని జవీజ కమిషనర్ గారు, జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ అమిత్ మరియు డిప్యూటీ కమిషనర్ శ్రీ ప్రదీప్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని వెనుకబడిన ప్రాంతమైన బొల్లారం లో నివసిస్తున్న పేద ప్రజల పట్ల ప్రత్యేక అభిమానం చూపించి సర్కిల్ పరిధిలో ఎక్కడా లేనివిధంగా బొల్లారం డివిజన్ కు నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి పారిశ్రామిక వాడల్లో పనిచేస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అనగా ఉచిత త్రాగునీరు సరఫరా, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణ, దొంగతనాల నివారణ, వీధిలైట్లు ఏర్పాటు, ప్రభుత్వ స్థలాల దురాక్రమణ నియంత్రణ, పార్కు స్థలాలకు ప్రహరీ గోడ నిర్మాణం, పేద ప్రజలు కొనుగోలు చేసిన నివాస గృహాలకు ఇంటి నంబర్లు కేటాయింపు, వైకుంఠధామంలో శవ కరణ చార్జీలు వసూలు పై నియంత్రణ, రోడ్లపై నిర్మిస్తున్న అక్రమ వ్యాపార సముదాయాల నిర్మాణాలపై కఠిన చర్యలు, ఇండస్ట్రియల్ ఏరియాలో మరియు డివిజన్ పరిధిలో రోడ్ల విస్తరణ సిసి రోడ్ల నిర్మాణం త్రాగునీరు సరఫరా కనెక్షన్ ఇవ్వడం, 5 ఎకరాల ప్రభుత్వ స్థలంలో స్టేడియం నిర్మాణం, బొల్లారం డివిజన్ ప్రజలకు ప్రత్యేకంగా ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం మరియు వైద్య సదుపాయం కల్పించడం, రోడ్లపై వెలిసిన ఆక్రమణలను తొలగించడం, పారిశుధ్య సిబ్బంది సంఖ్య పెంచడం, పార్క్ స్థలాల్లో మార్కెట్ నిర్మాణం, వ్యాపార సముదాయాల నిర్మాణం, కాలుష్య నివారణ చర్యలు, మురుగునీటి కాలువల నిర్మాణం మొదలగు సమస్యలు కమిషనర్ గారికి వివరించిన సందర్భంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరిన ప్రతి సమస్యపై స్పందించి వెంటనే క్షేత్ర పరిశీలన చేసి అత్యవసరమైన వాటికి మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపవలసిందిగా ఈ సందర్భంగా కమిషనర్ గారు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మళ్లీ నవంబర్ నెలలో నిర్వహించే వన్డే వన్ వర్డ్ కార్యక్రమము లోగా అందరూ ఆకాంక్షించిన అభివృద్ధిని చూపించి సమస్యలకు పరిష్కారాలను చూపాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బొల్లారంలో చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల, ప్రతినిధుల మరియు ప్రజల ఐకమత్యం గురించి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ గారు మరియు లిఫ్ట్ కమిషనర్ ప్రదీప్ కుమార్ గారు జవీజ కమిషనర్ గారికి క్షుణ్ణంగా వివరించిన సందర్భంలో కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ విధంగా ప్రజల సంక్షేమం కొరకు పారదర్శకంగా సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఎక్జ్క్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ , "రాజా ప్రసాద్ , "ఆవీజ నరసింహులు , అసిస్టెంట్ ఎక్జ్క్యూటివ్ ఇంజనీర్ లు తిరుమలేష్, సునీల్ , ఎలక్ట్రికల్ ఏఈ రవీందర్ , వాటర్ వర్క్స్ డి శివ , హెడ్మాస్టర్ మంగీలాల్, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, డివిజన్ ప్రజలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# టీ. నర్సాపురం మండలం తిరుమలదేవిపేటలో తీవ్ర విషాదం..

## బాలిన వెంకటేశ్వర రావు చిత్రపటానికి నివాళులర్పించిన జనసేన నాయకులు జట్లా సత్యనారాయణ

**తిరుమలదేవిపేట సెప్టెంబర్ 09(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా, టి. నర్సాపురం మండలం, తిరుమలదేవిపేట గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన ప్రముఖ వ్యక్తి, కీర్తిశేషులు బాలిన వెంకటేశ్వర రావు గత నెల 28.08.2026 నాడు తుదిశ్వాస విడిచి పరమపదించిన విషయం తెలిసిందే. వారి అకస్మిక మరణం గ్రామస్థులను, బంధుమిత్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ నేపథ్యంలో ఈ రోజు (బుధవారం) కీర్తిశేషులు బాలిన వెంకటేశ్వర రావు ద్వాదశ దిన కార్యం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజకీయ, సామాజిక వర్గాల ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖ జనసేన పార్టీ నాయకులు జట్లా సత్యనారాయణ.. బాలిన వెంకటేశ్వర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకటేశ్వర రావుతో తమకున్న అనుబంధాన్ని, సమాజానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అనంతరం బాలిన వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులను నేరుగా కలిసి, వారిని ఆప్యాయంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని, ఈ కష్టకాలంలో కుటుంబానికి జనసేన పార్టీ తరపున, తమ వ్యక్తిగత హోదాలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులందరూ మనోధైర్యంతో ఉండాలని ఆయన ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కీర్తిశేషులు బాలిన వెంకటేశ్వర రావుకు అశ్రునయనాలతో నివాళులర్పించారు.




# క్లిష్ట గుండె సమస్యకు టావీతో విజయవంతమైన చికిత్స

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)**

78 ఏళ్ల వృద్ధుడికి క్లిష్టమైన గుండె సమస్యను ట్రాన్స్ కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ ద్వారా మెడి కవర్ వరంగల్ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారు. తీవ్రమైన అయోర్టిక్ స్టెనోసిస్‌తో పాటు అయోర్టిక్ వాల్వ్ సమస్య, అసెండింగ్ అయోర్టా విస్తరణ ఉన్నప్ప టికీ ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే చికిత్స పూర్తి చేశారు. సీనియర్ ఇంటర్వె న్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ మోదాని నేతృత్వంలో డాక్టర్ శ్రవణ్ కుమార్ రాంపల్లి, డాక్టర్ షఫీ, డాక్టర్ వాసు తదితరులతో కూడిన బృందం తొడలోని ఫెమొరల్ ఆర్టరీ ద్వారా కృత్రిమ వాల్వ్‌ను అమర్చింది. చికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకుని ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.




# నిజం గెలిచింది.. నిజమే గెలిచింది

## చంద్రన్న అరెస్టుతో ఆయన చేసిన సేవలు ప్రపంచానికి తెలిశాయి...ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలి

**నందిగామ సెప్టెంబర్ 9 (ప్రజా వీక్షణం )**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాగించిన పోరాటాన్ని స్మరించుకుంటూ నందిగామ పట్టణం రైతుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిజం గెలిచింది.నిజమే గెలిచింది కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ మరియు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 53 కొవ్వొత్తులను వెలిగించి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. చంద్రుడికైనా మచ్చ ఉంటుందేమో.. ఎటువంటి అవినీతి మచ్చలేని నాయకుడు మన చంద్రన్న అని అన్నారు. చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసిన రోజులు రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయాయని, అయితే ఆయన జైలులో గడిపిన 53 రోజులు ఆయనపై ప్రజలకు ఉన్న అభిమానాన్ని మరింత బలపరిచాయని పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు అరెస్టుతో బయటపడింది ఆయన చేసిన సేవలే ఎవరినైనా అరెస్టు చేస్తే వారి నేరాలు బయటకు వస్తాయని, కానీ చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేస్తే ఆయన చేసిన అమోఘమైన సేవలు, రాష్ట్ర అభివృద్ధికి ఆయన అందించిన కృషి, ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలు ప్రపంచానికి తెలిసివచ్చాయని తంగిరాల సౌమ్య అన్నారు.ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారని, ఆయన తనయుడు నారా లోకేష్ సైతం తన పాదయాత్రను నిలిపివేసి నేలపై కూర్చొని నిరసన తెలిపారని గుర్తుచేశారు.చంద్రన్నకు అండగా కదిలిన ప్రపంచవ్యాప్తంగా తెలుగు సమాజం చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ప్రపంచవ్యాప్తంగా 75కు పైగా దేశాల్లోని తెలుగు ప్రజలు స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో వేలాది మంది ఐటీ ఉద్యోగులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి తమ మద్దతును ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు.ఇంటికే పరిమితమైన భువనమ్మ సైతం నిజం గెలవాలి అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు.కూటమి విజయానికి ఆనాడే పునాది జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో స్పందించిన తీరు, రాజమండ్రి పర్యటనకు వెళ్తున్న సమయంలో ఎదురైన అడ్డంకులకు




వ్యతిరేకంగా రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపిన ఘటనలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని తంగిరాల సౌమ్య అన్నారు.ఆ రోజుల్లోనే అప్పటి ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పోరాటానికి బీజం పడిందని, తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ఆనాడే పునాది పడిందని పేర్కొన్నారు.వైసీపీకి ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 అసెంబ్లీ స్థానాలతో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే పాలనను ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం ఈ రోజును చీకటి రోజుగా గుర్తు చేసుకుంటూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం ప్రారంభమైన రోజుగా పార్టీ శ్రేణులు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.53 రోజులకు గుర్తుగా 53 కొవ్వొత్తులు చంద్రబాబు నాయుడు జైలులో 53 రోజులు గడిపిన సందర్భంగా 53 కొవ్వొత్తులను వెలిగించి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో క్లస్టర్ యూనిట్, పోలింగ్ బూత్ పరిధిలో ఇదే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించినట్లు తెలిపారు.చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తోందని, రానున్న రోజుల్లో ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తామని తంగిరాల సౌమ్య అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ రాష్ట్రాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# రాంగ్‌రూట్‌లో ప్రవేట్ పాఠశాల బస్సులు అతివేగంగా ప్రయాణం

## నిద్రమత్తులో అధికార యంత్రాంగం.. తల్లిదండ్రుల్లో ఆందోళన..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబరు 9 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో పాఠశాల బస్సుల డ్రైవర్లు నిబంధనలను బేఖాతరు చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెబ్బెన--ఆసిఫాబాద్--మంచిర్యాల జాతీయ రహదారిపై పాఠశాల బస్సుల రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రెబ్బెన ఫారెస్ట్ నర్సరీ సమీపంలోని సర్వీస్ రోడ్డుపై ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు రాంగ్‌రూట్‌లో అతివేగంగా ప్రయాణించినట్లు స్థానికులు తెలిపారు. దీనిని గమనించిన కొందరు ఫొటోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో అవి వైరల్‌గా మారాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.ఇటీవలే రెబ్బెన మండలంలో ఓ పాఠశాల బస్సు రాంగ్‌రూట్‌లో ప్రయాణించి ప్రమాదానికి గురైన ఘటన మరువకముందే మరోసారి ఇలాంటి ఘటన చోటుచేసుకోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు, రవాణా శాఖ అధికారులు పర్యవేక్షణ చేపట్టకపోవడంతోనే డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల బస్సులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, రాంగ్‌రూట్‌లో ప్రయాణించే బస్సులు, నిబంధనలు ఉల్లంఘించే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.




# 53 కొవ్వొత్తులతో 'నిజం గెలిచింది'

## చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుకు మూడేళ్లు

## అక్రమ అరెస్టులతో ప్రజా నాయకుడి సంకల్పాన్ని అడ్డుకోలేరు

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబరు 9 (ప్రజా వీక్షణం)**

అక్రమ అరెస్టులతో ప్రజా నాయకుడి సంకల్పాన్ని ఎవరూ అడ్డుకోలేరని, చివరకు నిజమే గెలుస్తుందని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో ఉంచిన ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం రాత్రి 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వలవల బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 53 కొవ్వొత్తులను వెలిగించి చంద్రబాబునాయుడుకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ 74 సంవత్సరాల వయసు గల వ్యక్తిని, 18 సంవత్సరాల పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడును గత వైకాపా హయాంలోఅక్రమంగా అరెస్టు చేసి జైలులో ఉంచడం తీవ్ర అన్యాయమని తెలిపారు.రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఆనాడు చంద్రబాబునాయుడుపై చర్యలు చేపట్టారని విమర్శించారు. ఆ ఘటన తెలుగుదేశం పార్టీని బలహీనపరచలేదని, ప్రజల్లో మరింత సానుభూతి, చైతన్యం తీసుకొచ్చిందని బాబ్జి చెప్పారు. చంద్రబాబు నాయుడిపై జరిగిన అన్యాయానికి రాష్ట్ర ప్రజలు తమ ఓటు ద్వారా సమాధానం చెప్పారన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనంత భారీ మెజారిటీతో కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. ప్రజా తీర్పుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైందని, ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేత ప్రజలేనని బాబ్జి అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజల కోసం పనిచేసే నాయకుడికి ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని వివరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి 'నిజం గెలిచింది' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభుని మురళి, దాట్ల జగన్నాదరాజు, కొల్లి రమావతి, కాకర్ల సుభద్ర, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# వేలేరుపాడు మండలం పేరంటాలపల్లిలో వెలగని సోలార్ దీపాలు





## - అంధకారంలో మగ్గుతున్న గిరిజన గ్రామం!

**వేలేరుపాడు మండలం, సెప్టెంబర్ 09 (ప్రజా వీక్షణం):**

అభివృద్ధి ఫలాలు అట్టడుగు వర్గాలకు, మారుమూల గిరిజన గ్రామాలకు అందాలని ప్రభుత్వాలు ప్రకటనలు చేస్తుంటాయి. కానీ క్షేత్రస్థాయిలో అమలవుతున్న తీరు మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉంటోందనడానికి ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలోని పేరంటాలపల్లి గ్రాసమే ప్రత్యక్ష ఉదాహరణ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాలు బిగించిన కేవలం మూడు రోజులకే మూగబోవడంతో, ఆ గిరిజన గ్రామం మళ్లీ అంధకారంలోకి నెట్టబడింది.గత నెలలో గ్రామంలో విద్యుత్ సౌకర్యం కల్పించి, చీకటిని తరిమికొట్టే ఉద్దేశంతో అధికారులు సోలార్ ప్లేట్లు మరియు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఊరిలో కొత్త వెలుగులు వస్తాయని, తమ కష్టాలు తీరుతాయని ప్రజలు ఎంతో ఆశపడ్డారు. కానీ, ఆ ఆనందం మూడ్రోజుల ముచ్చటగానే మిగిలిపోయింది. బిగించిన కేవలం 3 నుంచి 4 రోజుల్లోనే ఆ సోలార్ ప్లేట్లు పూర్తిగా పాడైపోయి నిరుపయోగంగా మారాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు.విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో సాయంత్రం కాగానే పేరంటాలపల్లి గ్రామం మొత్తం నిశబ్ద చీకట్లో చిక్కుకుంటోంది. దట్టమైన అడవి ప్రాంతం మరియు కొండల మధ్య ఉండే ఈ గ్రామంలో రాత్రి సమయాల్లో విష సర్పాలు, ప్రమాదకరమైన కీటకాలు, పురుగులు ఇళ్ల మధ్యలోకి సంచరిస్తుంటాయి. దీంతో గ్రామస్తులు ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ క్షణం ఒక యుగంగా రాత్రులు గడుపుతున్నారు. అత్యవసర పనుల నిమిత్తం రాత్రిపూట బయటకు రావాలంటేనే మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర వణుకుకు గురవుతున్నారు.మరోవైపు కేవలం విద్యుత్ సమస్యే కాకుండా, ఈ గ్రామానికి రవాణా పరంగానూ తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఊరి నుండి బయట ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఇప్పటికీ పడవ ప్రయాణమే ఏకైక దిక్కుగా మారింది. అనారోగ్యం పాలైనప్పుడు లేదా అత్యవసర వైద్యం అవసరమైనప్పుడు ఆసుపత్రికి వెళ్లాలన్నా పడవపైనే ఆధారపడాల్సి వస్తోందని గిరిజనులు వాపోతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు తెచ్చినా, క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే నాణ్యత లేని పరికరాలు బిగించి వదిలేస్తున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."ప్రభుత్వం మా గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. రాత్రిపూట చీకటితో పాటు ప్రాణభయంతో బతుకుతున్న మా కష్టాలను అధికారులు గుర్తించాలి. వెంటనే పాడైపోయిన సోలార్ ప్లేట్లను రిపేర్ చేయించి, లేదా కొత్తవి ఏర్పాటు చేసి మా వీధుల్లో వెలుగులు నింపాలని కోరుతున్నాం." ఎన్నో ఏళ్లుగా మౌలిక వసతులకు నోచుకోని ఈ మారుమూల గిరిజన గ్రామంపై సంబంధిత పంచాయతీ, ఐటీడీఏ మరియు విద్యుత్ శాఖ అధికారులు సత్వరమే స్పందించాలని, పేరంటాలపల్లిలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## నా మానసిక ధైర్యాన్ని దెబ్బతీశాయి

సినీ పరిశ్రమలో విజయాలు ఎంత గుర్తింపు తీసుకొస్తాయో... పరాజయాలు అంతకంటే ఎక్కువ ఒత్తిడిని మోసుకొస్తాయి. ముఖ్యంగా సోషల్ మీడియా హవా నడుస్తున్న నేటికాలంలో సినిమా ఫలితం తేడా కొడితే నటీనటులపై వచ్చే ట్రోలింగ్ వారిని తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తుంది. ఇలాగే హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మి తాను ఎదుర్కొన్న చేదు అనుభవాలను తాజా ఇంటర్వ్యూలో చెబుతూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా అభిలాష్ జోషి దర్శకత్వంలో సుమారు రూ.50 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ' కింగ్ ఆఫ్ కోథా ' ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. ఈ సినిమా పరాజయం తన కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితంపై చూపిన ప్రతికూల ప్రభావం గురించి ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. 2023లో భారీ హైప్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కింగ్ ఆఫ్ కోథా' బాక్సాఫీస్ వద్ద చతికిలబడటంతో పాటు, నెట్టింట తీవ్రమైన విమర్శలను ఎదుర్కొంది. చిత్ర బృందంతో పాటు తనపై వచ్చిన ట్రోలింగ్ తనను తీవ్రంగా కలచివేసిందని ఐశ్వర్య తెలిపారు. సినిమాలో తన నటన, సంభాషణలు పలికే తీరుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని, కొన్ని సందర్భాల్లో ప్రేక్షకుల విమర్శలు నిజమేనేమో అని తానూ భావించినట్లు చెప్పారు. ముఖ్యంగా దుల్కర్ పాత్రను ఉద్దేశించి తాను పలికిన 'రాజువెట్టా' అనే సంభాషణ నెట్టింట దారుణంగా ట్రోలింగ్‌కు గురైందని గుర్తుచేసుకున్నారు. ఈ నెగెటివిటీ అక్కడితో ఆగకుండా షూటింగ్ లొకేషన్లకూ పాకిందని ఐశ్వర్య గుర్తు చేసుకున్నారు. 'హలో మమ్మీ' సినిమా షూటింగ్ సమయంలో ఒక అసిస్టెంట్ డైరెక్టర్ తనను ఉద్దేశపూర్వకంగా ఆ పేరుతో పిలిచి గేలి చేయడంతో తీవ్రంగా మనస్తాపం చెందినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సినిమా తెచ్చిన ప్రతికూల ప్రభావంతో మలయాళ చిత్ర పరిశ్రమలో దర్శకనిర్మాతలు తనకు కొత్త అవకాశాలు ఇచ్చేందుకు వెనుకాడేవారని పేర్కొన్నారు. ఈ ట్రోల్స్ తెచ్చిన భయం ఎంతవరకు వెళ్లిందంటే, ఆ తర్వాత దుల్కర్ సల్మాన్‌తో కలిసి ఒక కమర్షియల్ యాడ్‌లో నటించే అవకాశం వచ్చినా ఆమె రిజెక్ట్ చేశారట. 'నేను ఆయనతో నటిస్తే మళ్లీ ట్రోలింగ్ మొదలై మీ ప్రాజెక్ట్‌కే ఇబ్బందిగా మారుతుంది' అని చెప్పి మరీ ఆ ఆఫర్‌ను వదులుకున్నానని, ఈ చేదు అనుభవం వల్ల దుల్కర్‌తో మళ్లీ కలిసి పనిచేయగలనా అనే సందేహం కలుగుతోందని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. గత చేదు జ్ఞాపకాలను అధిగమిస్తూ ప్రస్తుతం ఐశ్వర్య లక్ష్మి ఇతర పరిశ్రమల్లో బలమైన ముద్ర వేస్తున్నారు. తమిళంలో ఇటీవల 'గట్ట కుస్తీ-2'తో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆమె, తెలుగులో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా ఎదుగుతున్నారు. సాయి దుర్గా తేజ్ సరసన ఆమె నటిస్తున్న భారీ చిత్రం 'సంబరాల ఏటి గట్టు' షూటింగ్ చివరి దశకు చేరుకుని, వచ్చే సంక్రాంతి బరిలో దిగేందుకు సిద్ధమవుతోంది.

## నేడు ప్రేక్షకుల ముందుకు రానున్న 'మండాడి'

సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'మండాడి' నేడు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ బ్యానర్‌పై మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంపై ఇప్పటికే సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మహిమా నంబియార్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ కీలక పాత్రలు పోషించారు. తెలుగు రాష్ట్రాల్లో మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి ఈ సినిమాను అత్యంత భారీ ఎత్తున




విడుదల చేస్తోంది. తాజాగా ఈ చిత్ర సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకి యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. మూవీ చూసిన సెన్సార్ టీం సభ్యులు అద్భుతంగా వచ్చిందని అభినందించారు. ముఖ్యంగా ఇందులో వచ్చే బోట్ సీక్వెన్సెస్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయని, థియేటర్లలో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టడం ఖాయమని కొనియాడారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, మైండ్ బ్లోయింగ్ ట్రైలర్ సినిమాపై హైప్‌ను రెట్టింపు చేశాయి. మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఎస్.ఆర్. కథిర్ విజువల్స్ ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో గ్రాండ్‌గా, విజువల్ ఫీస్ట్‌లా మలిచాయి. పీటర్ హెయిన్, దిలీప్ సుబ్బురాయన్, మహేష్ మాథ్యూ కంపోజ్ చేసిన యాక్షన్ సీక్వెన్సులు మాస్, యాక్షన్ ప్రియులను థ్రిల్ చేయనున్నాయి. స్టార్ డైరెక్టర్ వెట్రిమారన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించడం ఈ ప్రాజెక్ట్‌కి బలాన్ని చేకూర్చింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ అవుతున్న ఈ చిత్రానికి అడ్వాన్స్ బుకింగ్స్ అద్భుతంగా జరుగుతున్నాయి. బుక్ మై షోలో ప్రతి గంటకూ వేలాది టికెట్లు అమ్ముడవుతుండటం సినిమాపై ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. సుహాస్, సూరి ఇద్దరి కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించే చిత్రంగా నిలవబోతోంది.




## 'రణబాలి'లో యోధుడిగా విజయ్

విజయ్ దేవరకొండ, రాహుల్ సాంకృత్యాన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'రణబాలి'. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 1854-1878ల నాటి బ్రిటిష్ ఇండియా నేపథ్యంలో, రాయలసీమ ప్రాంతంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని రూపొందిస్తున్నారు. ఇందులో విజయ్ పవర్‌ఫుల్ యోధుడిగా కనిపిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామా అక్టోబర్ 16న దసరా కానుకగా విడుదల కానుంది. వారు ఆ కథను పాతిపెట్టారు.. వారు ఆ పేరును చెరిపివేశారు. వారు తమ పాపాలను తుడిచిపెట్టారు. కానీ అతని రౌద్రాగ్నిని మాత్రం ఎప్పటికీ పాతిపెట్టలేకపోయారు. జానపద గాథలు, చరిత్ర అతన్ని ఎప్పటికీ మరువవు. రణబాలి.. ఆ యోధుడి ప్రతిజ్ఞ" అని మేకర్స్ పేర్కొన్నారు. "అతిథులుగా వచ్చి, అణచివేతదారులుగా మిగిలిపోయిన వారిని. రక్తం చిందించాలని నిర్ణయించుకున్న మన గ్రామాల్లోని ఆ మనుషులను.. ఎప్పటికీ మర్చిపోవద్దు" అని విజయ్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. 1854 - 1878 మధ్య కాలంలో బ్రిటిష్ ఇండియాలో రాయలసీమ ప్రాంతంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'రణబాలి' చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో రణబాలి అనే వీరుడిగా విజయ్ దేవరకొండ కనిపిస్తుండగా.. ఆయన భార్య జయమ్మ పాత్రను రష్మిక పోషించారు. అజయ్ - అతుల్ సంగీతం సమకూర్చగా.. నీరవ్ షా, జిమ్మీ భట్టాచార్జీ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. 'రణబాలి' చిత్రాన్ని టీ-సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని & వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత విజయ్ - రష్మిక కలిసి నటిస్తున్న సినిమా ఇది. భార్యాభర్తలుగా మారిన తర్వాత విరోష్ నుంచి రాబోయే తొలి సినిమా కావడంతో అభిమానులు ఎగ్జైటెడ్ గా ఉన్నారు.



## భన్సాలీతో కలిసి పనిచేయబోతున్నారా?

బాలీవుడ్ నటి కరీనా కపూర్ మరియు ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ మధ్య 25 సంవత్సరాల తర్వాత ఒక కొత్త ప్రాజెక్ట్ పై చర్చలు జరుగుతున్నాయా? ఇటీవల కరీనా భన్సాలీ కార్యాలయానికి వెళ్లినప్పుడు ఈ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇది నిజమైతే, కరీనా మరియు భన్సాలీ మధ్య 25 సంవత్సరాల తర్వాత జరిగే మొదటి సహకారం అవుతుంది, ఎందుకంటే వారు 'దేవదాస్' సినిమా సమయంలో ఒక గొడవకు గురయ్యారు. సెప్టెంబర్ 8న కరీనా భన్సాలీ కార్యాలయానికి వెళ్లినప్పుడు పాస్టెల్ బ్లూ సూట్ ధరించి కనిపించింది. ఆమె పాపారాజ్జీకి ఫోటోలకు నిలబడలేదు. సంజయ్ లీలా భన్సాలీ తన తదుపరి చిత్రంలో మహిళా నాయకత్వ పాత్ర కోసం కరీనాను సంప్రదించినట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమె తమిళ నటుడు ధనుష్‌తో కలిసి నటించనుంది, అయితే అన్ని విషయాలు బాగా జరిగితేనే. ఈ చిత్రంలో ధనుష్‌తో పాటు ఆమెకు ముఖ్యమైన పాత్ర ఉండబోతుంది. కరీనా ఈ చిత్రానికి ఆసక్తి చూపించినప్పటికీ, ఆమె ఇంకా సంతకం చేయలేదు. ఆమె తేదీలు, ఫీజులు మరియు ఇతర వివరాల గురించి చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రం ఒక పౌరాణిక సాహస కథగా ఉంటుందని సమాచారం, ఇది అటవీ ప్రాంతంలో జరుగుతుంది. కథ అధికారికంగా వెల్లడించబడలేదు, కానీ ఈ చిత్రంలో ఒక ఏనుగు ముఖ్యమైన పాత్ర పోషించనుందని నివేదికలు సూచిస్తున్నాయి. భన్సాలీ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు, కాగా పి.ఎస్. మిత్రన్ దీనిని దర్శకత్వం వహించనున్నారు. ప్రాజెక్ట్ ప్రస్తుతం రచనలో ఉంది, ప్రీ-ప్రొడక్షన్ ఈ సంవత్సరం చివర్లో ప్రారంభమవుతుందని భావిస్తున్నారు. షూటింగ్ 2027 జనవరిలో ప్రారంభమవుతుందని సమాచారం. కరీనా ఈ ప్రాజెక్ట్‌కు సంతకం చేస్తే, ఇది ఆమె మరియు భన్సాలీ మధ్య ఉన్న బాలీవుడ్‌లోని అత్యంత చర్చించబడిన వృత్తి గొడవను ముగించగలదు. కరీనా కపూర్ మరియు సంజయ్ లీలా భన్సాలీ మధ్య గొడవ 2000ల ప్రారంభంలో ప్రారంభమైంది, ఆ సమయంలో కరీనా 'దేవదాస్' చిత్రంలో పారో పాత్ర కోసం పరిశీలనలో ఉన్నది. కరీనా ఈ పాత్ర కోసం స్క్రీన్ టెస్ట్ చేసింది మరియు సంతకం చేసిన మొత్తాన్ని కూడా పొందింది. అయితే, ఈ పాత్ర చివరకు ఐశ్వర్య రాయ్ బచ్చన్‌కు వెళ్లింది, ఆమె 2002లో షారుక్ ఖాన్‌తో కలిసి నటించింది. కరీనా ఈ సంఘటనపై ఎంత బాధపడిందో గురించి మాట్లాడింది. ఒక పాత ఫిల్మ్‌ఫేర్ ఇంటర్వ్యూలో, ఆమె భన్సాలీతో పని చేయనని చెప్పింది. "నేను ఎప్పుడూ చేయను. ఆయన నాకు చేసినది తప్పు. ఆయన నాకు 'దేవదాస్' కోసం స్క్రీన్ టెస్ట్ ఇచ్చారు, సంతకం చేసిన మొత్తాన్ని ఇచ్చారు, తరువాత మరొకరిని తీసుకున్నారు. అది తప్పు, ఇది నాకు బాధ కలిగించింది, ఎందుకంటే నేను నా కెరీర్ ప్రారంభంలో ఉన్నాను. అది సరే, ఎందుకంటే ఆయన నన్ను విడిచిపెట్టిన రోజు నేను 'యాదెయిన్'కి సంతకం చేశాను. సంజయ్ నన్ను బాధపెట్టాడు. నేను పని లేకపోయినా, ఆయనతో పని చేయను" అని కరీనా చెప్పింది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com